ప్రజాశక్తి

Vol. 3, no. 6

(Aug. 11, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 3, no. 6

(Aug. 11, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0 | PRAJASAKTI | Regd. No. M. 4486


: సంపాదకవర్గం :
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

★ భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ పత్రిక ★

సంపుటి 3 | బుధవారం 11-8-43 బెజవాడ | సంచిక 6

పార్టీనిధికి ★ 5 లక్షలు వసూలు చెయ్యాలి


కామ్రేడ్ పి. సి. జోషి

కమ్యూనిస్టుపార్టీకి మాతృదేశ సేవ అన్నిటి కంటే ప్రధానమయింది. మలయా, బర్మాలను జయించిన జపాన్ దురాక్రమణదారులు భారత భూమిపై దాడిచేయడానికి సిద్ధంగావున్నారు. అందుచే నేడు ప్రతిభారతీయుణ్ణి మాతృదేశ రక్షణార్థం ఉత్తేజపరచుటయే ప్రధానమైన కర్తవ్యంగా కమ్యూనిస్టుపార్టీ ఎంచుతోంది.

మన ప్రజలు చైనా, సోవియట్ ప్రజలవలె ముందుకువచ్చి - ప్రతిపురుషుడు, స్త్రీ, బాలుడు బాలిక - వీరులవలె పోరాడి తమ దేశభక్తిని చాటుతారని మాకు విశ్వాసముంది. సోవియట్ రెడార్మీ వడమట నాజీదుండగీడుల ఎత్తులను భగ్నంచేయుటవల్లను, తూర్పున చైనా సోదరులు తమ రక్తం ధారబోసి జపాను దుండగీడులను ఎదిరించుచుండుటచేతను, భారత దేశంలో తమ సైన్యాలను కలపాలని వేసిన ఫాసిస్టుల ప్లానులు విఫలమయ్యాయి. కాని భారతభూమికి దండయాత్ర ప్రమాదం తొలగిపోలేదు. హిట్లరు కుర్రింగినకొలది టోజో ప్రమాదకరమైన జూదానికి సిద్ధమౌతాడు. అప్పుడే సుభాస్‌బోసును సేనానాయకుణ్ణి చేసి, దండయాత్రకు వంప టోజో సన్నాహాలు చేస్తున్నాడు. జపాను దురాక్రమణదారులకు మన దేశాన్ని అప్పగించ సాయపడుతున్నారు. రాకుండా ఆపి మన ప్రజలు జపాన్ పీకను నులు

చుకోవడంద్వారా భారత స్వాతంత్ర్యాన్ని సాధించగల్గుతాము.

ఫాసిస్టు ఏజంట్లను పారదోలండి!

దేశభక్తులందరిని ఐక్యపరచడానికి కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుంది. దేశద్రోహులయిన పంచమాంగదళాన్ని అన్నివిధాలా యెదిరించి పోరాడుతుంది. ఫార్వర్డ్బ్లాకు, ట్రాట్స్కీస్టులు, కాంగ్రెస్ సోషలిస్టులు నేడు జపాన్ ఏజంట్ల కార్యక్రమంతో పని చేస్తున్నారు. జపాన్ దండయాత్ర మనకు స్వాతంత్ర్య మివ్వడానికి వస్తూందని వారు కొన్నిచోట్ల సిగ్గు లేకుండా చెబుతున్నారు. కొన్నిచోట్ల జపాన్ ప్రమాదమే లేదనీ, దేశరక్షణను భగ్నంచేయడంద్వారా స్వాతంత్ర్యంకోసం పోరాడుదామని అసత్యప్రచారం చేస్తున్నారు. వారు షాహుకార్లను ధాన్యం దాయమనీ, ఆకలిగొన్నవారిని దోపిడీ చేయమనీ రెచ్చగొట్టి, దేశంలో అరాజకం వ్యాపింపజేయ పూనుకొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరు అనే పేరుతో జపాను దురాక్రమణదారులకు మన దేశాన్ని అప్పగించ సాయపడుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ ఇటి జపాను ఏజంట్లను దేశద్రోహులుగా నిరూపించుతూ ప్రచారంజేసి, వారిని ప్రజలు పారదోలునట్లుచేస్తుంది.

పోషించడానికి, పార్టీకి డబ్బు కావాలి. అందుకోసం 1943 డిసెంబరు ఆఖరుకు 5 లక్షలు పార్టీ నిధి వసూలు చేయాలని సెంట్రల్ కమిటీ పిలుపు ఇచ్చింది. గత ఏడాది 2 లక్షల నిధి పిలుపుకు కామ్రేడ్స్ 5 లక్షలు వసూలుచేశారు. ఈసారి అదే విధంగా పూర్తిచేస్తారని మాకు విశ్వాసముంది.

ఆంధ్రలో

క్రిందటిసారి పిలుపు యిచ్చినప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో దాదాపు 2 లక్షలు వసూలు చేయబడింది. ఈసారి సెంట్రల్ కమిటీ యిచ్చిన 5 లక్షల పార్టీఫండు పిలుపులో ఆంధ్ర కామ్రేడ్స్ 1 లక్ష వసూలు చేయవలసివుంది. ఈ మొత్తం అఖిలభారతపార్టీ, రాష్ట్రకమిటీ ఖర్చులకు వినియోగించబడుతుంది. అనగా జిల్లా కమిటీలు, స్థానిక కమిటీల ఖర్చులకు యింకా హెచ్చుగా వసూలు చేయాలన్న మాట. మొత్తం రెండులక్షలు వసూలుచేస్తేనే ఆంధ్రదేశంలో ప్రజా ఉద్యమాలను నడుపడానికి, అర్గనైజర్లను తరిఫీదుచేయడానికి, పూర్తి కాలం ప్రజాసేవనే జేసే కామ్రేడ్స్‌ను పోషించడం సాధ్యమవుతుంది. ఆంధ్ర ప్రజానీకం మాకు సాయపడుతారనీ, కామ్రేడ్స్ తమ నిరంతర ప్రజాసేవ ద్వారా ప్రజల నుండి యీనిధిని వసూలుచేయగల్గుతారనీ విశ్వసించుతున్నాం.

ఆంధ్రలో మన కర్తవ్యం

దేశభక్తియుతమైన పార్టీలన్నీ వెనుకటి భేదాలను మరచిపోయి, మాతృదేశ రక్షణ కోసం ఐకమత్యం కుదుర్చుకోవాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతూంది. దీనిపైనే భారత ప్రజల భవిష్యత్తు ఆధారపడివుందని కమ్యూనిస్టుపార్టీ నమ్ముతోంది. దేశరక్షణ కొరకు, ఆకలిచే మాడుతున్న ప్రజలకు ఆహారం అందిచ్చుట కొరకు జాతీయ ఐక్యతను నిర్మించాలని కృషి చేస్తూంది.


కాంగ్రెసు మహాసభ, ముస్లింలీగ్ ప్రధాన రాజకీయ పార్టీలు కాబట్టి వాటి ఐక్యతయే జాతీయైకత్యకు పునాదిగా వుంటుందని మేము విశ్వసించుతున్నాము. కాంగ్రెసు దేశభక్తులు జాతుల స్వయంనిర్ణయహక్కును గుర్తించుట ద్వారాను, లీగ్ దేశభక్తులు కాంగ్రెసు నాయకుల విడుదల కొరకు కృషిచేయడం ద్వారాను జాతీయైక్యత సులభసాధ్య మవుతుంది. ఈ ఐక్యత 40 కోట్ల భారతీయులను దేశరక్షణకు పూనుకొనేటట్లు, ప్రపంచ ప్రజల సహకారంతో ఫాసిస్టులను హతమార్చునట్లు చేయగల్గుతుంది. కాంగ్రెస్సు - లీగ్ ఐక్యత ద్వారానే జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకొని, ప్రపంచ ప్రజలతోకలసి దేశాన్ని జయప్రదంగా రక్షిం

మా పార్టీ

కమ్యూనిస్టు పార్టీ దేశభక్తియుత మయిన కార్యక్రమాన్ని అమలు జరుపడానికి ప్రజలలో కృషిజేస్తూంది. పార్టీలో 16 వేల మంది సభ్యులున్నారు. వారిలో నూటికి 26 గురు కార్మికులు, 36 గురు రైతులు, 11గురువిద్యార్థులు 5 గురు స్త్రీలుఉన్నారు. 2600 మంది పూర్తికాలాన్ని ప్రజాసేవకే వినియోగించే విప్లవకారులున్నారు.

పార్టీ వివిధ ప్రజా సంఘాలలో పనిజేస్తూంది. 3లక్షల కార్మికులను 4 లక్షల 10 వేల రైతులను, 52 వేల విద్యార్థులను, 41 వేల మహిళలను, 6400 బాలబాలికలను సంఘటిత పరచింది. ప్రజలకు ఆహారంకొరకు రైతులు అధిక పంటలు పండించాలనీ, కార్మికులు ఎక్కువ వస్తువులు తయారుచేయాలనీ, సైన్యాలకు హెచ్చు ఆయుధ సామగ్రి అందచేయాలనీ, రవాణా సౌకర్యాలను వృద్ధి చేయాలనీ మాపార్టీ కష్టజీవులలో ప్రచారం చేస్తోంది.

ఈ ఉద్యమాల నన్నిటిని నడుపడానికి అర్గనైజర్లను తయారుచేయడానికి,


వ్యాసకర్త

రైతులకు విన్నపం

ఆంధ్ర పార్టీలో రైతు కామ్రేడ్సే హెచ్చుమంది వున్నారు. 3250 మంది సభ్యులలో 2000 మంది రైతాంగంనుంచి వచ్చారు. మీ బిడ్డలైన వీరు 70 వేల మందిని రైతుసంఘాలలో చేర్పించారు. ముందు 165000 మందిని చేర్పించుతామని కోటా తీసుకొన్నారు. ప్రజాసేవకులైన వీరిని పోషించడానికి, మీ సంఘాన్ని బలపరచడానికి, పార్టీ నిధికి విరాళాలివ్వండి. ధాన్యరూపేణా, వస్తురూపేణా సాయపడండి.

కార్మికులకు విన్నపం

పార్టీ 24 వేల కార్మికులను (రైల్వే 10 వేలుసహా) సంఘటితపరచింది. కార్మిక కామ్రేడ్స్ కార్మికసంఘాల సభ్యత్వాన్ని 50000 పెంచుతామని శపథం చేశారు. మీరు మీ సాధ్యమైనంత మీ పార్టీనిధికి యివ్వాలి.

వ్యవసాయ కూలీలు గతసారి కొన్నిచోట్ల సమిష్టిగా కూలిజేసి పార్టీనిధికి యిచ్చారు, ఈసారి అన్నిచోట్ల అవిధంగా పనిజేసి ఒకరోజు కూలి పార్టీనిధికి యివ్వాలి. కామ్రేడ్స్ యీరంగంలో 24000 మందిని సంఘటిత పరచారు, ముందు 92000 మందిని చేర్పించుతామని కోటాతీసికొన్నారు.

మహిళలకు విన్నపం

మహిళలలో రాజకీయ చైతన్యం కలుగజేయడానికి, సాంఘిక దురాచారాలను తొలగించడానికి యితర పార్టీలన్నిటికంటే ఎక్కువగా మా పార్టీ కృషిచేస్తూందని మీరెరుగుదురు. ఇలా పనిజేస్తున్న మీ సోదరీమణుల కోసం, మహిళాసంఘాలను, ఉద్యమాన్ని బలపరచడంకోసం పార్టీనిధికి విరాళా లివ్వండి. క్రిందటిసారి యిచ్చిన వాటికంటే హెచ్చుగా నగలను యివ్వండి.

పార్టీ సభ్యులు

క్రిందటిసారి మీలో అనేకమంది మీ సర్వస్వం పార్టీకి యిచ్చారు. కామ్రేడ్స్ తమ పొలాలను, ఆస్తినిఅమ్మి పార్టీనిధికి యిచ్చారు. త్యాగంలో నూతన ఆదర్శాన్ని చూపించారు. ఏ యితర రాజకీయ పార్టీలలో యింతమంది సర్వస్వం పార్టీకి యిచ్చివేసినవారులేరు. నేడు పార్టీ 1120 నుంచి 3250 కి వృద్ధిచెందింది. పార్టీలో నేడు యావత్‌కాలం ప్రజాసేవే వృత్తిగాగలవారు 610 మంది వున్నారు. కామ్రేడ్స్ తమ త్యాగంద్వారా ప్రజలకు మార్గదర్శకులవ్వాలి. ప్రజలందరినుండి పార్టీనిధికి ఈసారి మరింత హెచ్చుగా వసూలు చేయాలి.

పార్టీనిధికి వసూలు చేయడమంటే, పార్టీ పాలసీని అమలు జరుపడానికి, దేశాన్ని రక్షించడానికి, ప్రజల ఆహారసమస్యను తీర్చడానికి, మహిళల గౌరవం కాపాడటానికి, కృషిచేయడమన్నమాట. కాంగ్రెసులీగ్ ఐక్యతను నిర్మించి, జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోడానికి కృషిచేసే కమ్యూనిస్టుపార్టీని బలపరచడమన్నమాట.

—కామ్రేడ్ సుందరయ్య

బుధవారం ప్రజాశక్తి 11-8-43

లిన్‌లిత్గో - నిష్ప్రమణ

శ్రేంద్ర శాసనసభల సంయుక్త సమావేశంలో వైస్రాయి వీడ్కోలు ఉపన్యాస మిచ్చాడు. దానిలో తాను భారత రాజకీయపార్టీలమధ్య ఐక్యత నేర్పరచడానికి చేయ గలిగిందంతా చేశాననీ. కాని నిరుపయోగమైందనీ, పాతపాలసీనే తిరిగి వల్లించాడు. ఈ సారి కాంగ్రెసుపై విరుచుకుపడలేదు. కాని ఉపన్యాస సారాంశ మేమిటంటే, ప్రతిష్టంభన యిలాగే కొనసాగుతుంది; తాత్కాలిక మార్పులకోసం ప్రజలు ఆతుర పడనక్కరలేదు; యుద్ధానంతరం అంతా చక్కబడుతుంది. ఇదీవరుస. దీని అర్థ మేమిటి? ప్రభుత్వం ప్రతిష్టంభనను తొలగించ పూనుకోదన్నమాట.

గత సంవత్సర చరిత్ర అంతా లిన్‌లిత్గో ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లే అయింది. ఈ అనుభవాన్నుంచి అదేమీ పాఠం నేర్చుకోలేదు. కాంగ్రెసుపై అది సాగించిన తీవ్రనిర్బంధవిధానం పంచమాంగదళానికి చక్కగా ఉపయోగపడింది. జపాన్ ఏజెంట్లు ప్రజలలో నిరుత్సాహాన్ని వ్యాపింపచేయడానికి వినియోగపడింది. భారత సైన్యం 20 లక్షలవరకు పెరిగినా, ఆయుధసంపత్తి ఎంతో వృద్ధిఅయినా. ప్రజలలో వ్యాపించిన ఓటమితత్వంవల్ల దేశరక్షణ అనేకరెట్లు కష్టసాధ్యమయింది. ఆహారసమస్య మరింత తీవ్రమై. ప్రజలు దుర్భరమైన ఆకలిమంటలకు గురి అవు తున్నారు. ప్రభుత్వం అవలంబించుతున్న యీ పాలసీవల్ల దేశరక్షణకు నష్టం కల్గు తూందనే విషయం కండ్లుఉండీ చూడవలచని గ్రుడ్డివానికి తప్ప అందరికీ బోధపడు తుంది.

పాత పాలసీనే అవలంబించుతామని వైస్రాయి తిరిగి వల్లించడం పంచమాంగ దళం దుష్ప్రచారం చేయడానికి చక్కగా వినియోగపడుతుంది. జపాను బర్మాకు 'స్వాతంత్ర్యం' ప్రకటించి. బర్మాప్రభుత్వాన్ని ఏర్పరచిందని అప్పుడే కథలు వ్యాపించుతున్నాయి. బర్మాలో జపాన్ రాయబారిని నియమించడం బర్మా స్వాతం త్ర్యానికి చిహ్నమనికూడ వాదించబడుతూంది. దీనికితోడు సుభాస్‌బోస్ 'భారత స్వాతంత్ర్య సైన్యాలతో' దిగుతాడనే ప్రచారం జరుగుతోంది.

దీనికి ప్రభుత్వం ఇచ్చే జవాబేమిటి? జాతీయనాయకులను జైళ్ళలోనే ఉంచుతాము; రాయబారాలకు తావులేదు; అధికారం భారతప్రజలకు అప్పగించడానికి వీలులేదు. ఈ మూర్ఖపు జవాబు జపాన్ ఏజెంట్లకు తప్ప మరెవరికి ఉపయోగపడుతుంది?

యూరపులో మిత్రరాజ్యాలు "ప్రజాస్వామికం, స్వాతంత్ర్యం" అనే నినాదా లతో ప్రజలను ఉత్తేజపరచి వారి సహకారంతో ఫాసిస్టు దుండగీడులను హతమా రుస్తున్నారు. కాని భారత దేశంలో లిన్‌లిత్గో ప్రభుత్వమో? జపాన్ ఏజెంట్లు దుష్ప్ర చారంచేసి ప్రజలను మభ్యపరచడానికి చక్కని అవకాశమిస్తోంది. ఈ విధంగా వైస్రాయి ఉపన్యాసం ప్రచారక ఆయుధాన్ని శత్రువుకు అప్పగించింది.

ఇలా అని దేశభక్తులు, మాతృభూమిని రక్షించాలసిన యోధులు నిస్పృహతో చతికిలబడరాదు. ధైర్యంతో ముందంజ వేయాలి. దేశభక్తిగల అన్ని పార్టీలుకలసి ఐకమత్యంతో జపానుకు వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపరచాలి. మన పవిత్ర మాతృభూమిని రక్షించుకోవడానికి, జాతీయ ప్రభుత్వంకొరకు ఐక్యం కావాలి.

దేశభక్తుని విజ్ఞప్తి

దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఎం. ఎల్. ఎ. యీక్రింది పత్రికా ప్రకటన చేసినారు.

"జైళ్ళబయటవున్న కాంగ్రెసువాదులు సమావేశమై ఆగష్టు 8 వ తేదీ తీర్మానాన్ని పునర్విచారణ చేయవలసిందని చేసిన సూచనను శ్రీవాస్తవ ఉపసంహరించుకొనుట హర్ష నీయం. కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యులు, అధికసంఖ్యాకులైన అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులు నిర్బంధములోనుండుటవలనను, వైస్రాయి గాంధీజీని వర్కింగు కమిటీ సభ్యులతో కలుసుకొనుటకు అనుమతించనందున యీప్రతిపాదన సమంజసమైనది కాదు. ఇప్పటిపరిస్థితులలో మనల నెదుర్కొంటున్న చిక్కుసమస్యలను చర్చించి ఒక కార్యక్ర మాన్ని ఇచ్చుటకు, జైళ్ళబయటనున్న కాంగ్రెసువాదులు, దేశక్షేమాన్ని కోరే తదితరులు సమావేశమవటం వాంఛనీయమే. కాని, యీసమావేశం కాంగ్రెసువాదుల పేరిటకాకుండా వ్యక్తుల బాధ్యతమీదే జరగాలి.

"కాంగ్రెసు తరపున ప్రాతినిధ్యం వహించే కేంద్రకమిటీ ఎక్కడోవుండి యింకా పనిసాగిస్తున్నదని ప్రజలు అపోహపడుతున్నారు. అలాంటి కమిటీ ఉనికి యథార్థంగా తెలియదు. ఏదయినా ఉన్నట్లయితే అది శాస్త్రీయంగా నిర్మించబడిన కమిటీ గాదు. కాంగ్రెసు తరపున ప్రాతినిధ్యం వహించుటకు అర్హతగల కమిటీ కాదని యిందుకు సంబంధించినవారి క్షేమంలో నేను స్పష్టం చేస్తున్నాను. దేశ క్షేమంకొరకు సేవచేయగోరుతున్న ప్రతిపౌరుడు యీలాంటి సంస్థల ప్రాబల్యంలో పడిపోకుండా వుండాలి. వాటి ప్రాబల్యంలో పడిన,తన చర్యలన్నిటికి తానే బాధ్యు డని గుర్తించాలి. కాంగ్రెసుపై బాధ్యత వేయకూడదు. ఆగష్టు 9 నుండి జరిగిన అరాచక చర్యలకు, కాంగ్రెసుకూ, తనకూ ఎట్టి సంబంధం లేదని గాంధీజీ స్పష్ట పరచిననూ ప్రభుత్వం బాధ్యతను కాంగ్రెసుపై వేస్తున్నది.

"గాంధీజీపై, కాంగ్రెసుపై మోపిన నేరారోపణలను బలపర్చుకొనుటకు ప్రభుత్వా నికి సాయ మిచ్చే చర్యలను ప్రజలెవ్వరూ చేయరాదు."

(Sd.) కొండా వెంకటప్పయ్య.

మనరాజకీయాలు

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలు- శ్రీవాస్తవ వలలో పడ్డాడు- కాశేశ్వరరావుగారిప్రకటన-

వైస్రాయి ఉపన్యాసం ఇండియాలోనే కాదు- బ్రిటన్‌లోకూడా తీవ్రమైన అసంతృప్తికి. ఆందోళనకూ, కారణం అయింది. "న్యూస్టేట్సుమన్" పత్రిక (లిబరల్) యిలా రాసింది: "అతడు (వైస్రాయి) చెప్పిన కొత్త విషయం ఒక్కటీలేదు. భారతదేశ సమస్యను పరిష్కరించడానికి మనం చేయ వలసిందేదీ లేదని వైస్రాయి పలికాడు. భారతీయులే ఏకాభిప్రాయానికి రావాలని వాదించాడు. ఇది సహించరాని విషయం. ఎందువల్లనంటే. వైస్రాయి ఒక వైపు జైలు గేట్లను బంధించియుంచి, గాంధీజీ జిన్నాకు రాసిన జాబును సహితం లొక్కిపెట్టి, మరోవైపు ఏకాభిప్రాయానికి రావడం ఎలా సాధ్యమౌతుంది?" "ఈవిధంగా మనం యెన్నాళ్లు గడపగలం? యుద్ధానంతర దశ అతి వేగంగా సమీపించు తోందని వైస్రాయే చెబుతున్నాడు. అలాంటప్పుడు కాంగ్రెసు నాయకుల్ని ఇంకా నిర్బంధించి యుంచడం మంచిదేనా?" అని "మాంచెస్టర్‌గార్డియన్" (లిబరల్) ప్రశ్నించింది. "డెయిలీహెరాల్డ్" (లేబర్) బ్రిటిష్ ప్రజలకు యిలా హెచ్చరించింది:

"ఎన్నిసార్లు ఆశాభంగం కలిగినప్పటికీ. ప్రజలు బ్రిటిష్ ప్రభుత్వంపై తన బాధ్యతను నిర్వహించేటట్లు ఒత్తిడి చేయడం అవసరం. ఈవిషయమై ప్రజాభిప్రాయం తగినంత బలాన్ని ప్రదర్శించ వలసియుంది."

"డెయిలీ వర్కర్" (కమ్యూనిస్టు) సంపాదకీయంలో యిలా రాసింది. "ఇండియాలో ఈ మధ్య ఏ వైస్రాయిపట్ల ఇంత వ్యతిరేకభావం వ్యాపించలేదు. అతి ప్రధానమైన ఏడుసంవత్సరాల కాలంలో యీ కతను ప్రజల సుహృద్భావాన్ని సంపాదించ లేకపోయాడు.....లిన్ లిత్గోతోబాటు అమెరీ (ఇండియా కార్యదర్శి) కూడా దయచేయడం అవసరం."

ఈవిధంగా, బ్రిటిష్ ప్రజలలో అభివృద్ధిని కోరే పక్షం భారత జాతీయ వాంఛను యింత యెక్కువగా బలపరుస్తూంటే, మన జాతీయ నాయకులలో అనుమానాలు, నిస్పృహ యింకా తొలగడంలేదు. జైళ్లబయట ఉన్న ఎ. ఐ. సి. సి. సభ్యులు రాజకీయ ప్రతిష్టంభనను అంత మొందించే నిమిత్తం కాంగ్రెసు తీర్మానాన్ని (ఆగస్టు 8, 1942) పునరాలోచించ వలసిందని సూచిస్తూ ధైర్యంతో ముందుకొచ్చిన శ్రీ వాస్తవ (యు. పి. రాష్ట్రంలో మాజీ పార్లమెంటరీ కార్యదర్శి) ప్రతిష్టంభన యిలాగే ఉండడం మంచిదని వాదించే నాయకులవలలోపడ్డాడు. కేంద్రంలో జాతీయ ప్రభుత్వం లేనంతకాలం రాష్ట్రాలలో సంయుక్త మంత్రివర్గాలవల్ల ఎట్టిప్రయోజనం ఉండదని ప్రకటించాడు.

ప్రస్తుతం దేశాన్నంతటినీ ఆవరించియున్న జాతీయ సంక్షోభదశలో కాంగ్రెసు వాదులచే బలపరచబడు సంయుక్త మంత్రివర్గాలు కేంద్రంలో జాతీయ ప్రభుత్వ నిర్మాణాని కెంతో సహాయపడతాయి. ప్రజల్ని పీల్చి పిప్పిచేసే క్షామదేవతనుండి రక్షించడానికి అన్ని రాజకీయ పార్టీలను ఐక్యపరచడంలో తోడ్పడుతాయి. జాతీయనాయకుల విడుదలకై ఐక్యకంఠంతో ఒత్తిడి చేయడానికి సాధనాలుగా ఉపయోగపడతాయి. ప్రతిష్టంభనను కొనసాగించే సామ్రాజ్యవాద పంథాను భగ్నంచేయడానికి సంయుక్త మంత్రివర్గాల స్థాపన మొట్టమొదటి అడుగు. అట్టి మంత్రివర్గాలకు కాంగ్రెసువాదులు తమ సహకారాన్ని నిరాకరించడం అంటే అర్థం,అధికార వర్గపు చేతుల్లో అవి వట్టి కీలుబొమ్మలుగా తయారయ్యే అవకాశాలను కల్పించడం అన్న మాట. కాబట్టి. శ్రీ వాస్తవ అవలంబించే పంథా కాంగ్రెసును ప్రజలకు దూరంచేస్తుంది; ప్రతిష్టంభన యిలాగే కొనసాగుతూ, ముందడుగువేసే అవకాశం సామ్రాజ్యవాదులచేతుల్లోనే ఉండిపోతుంది.

జైళ్ళబయటున్న కాంగ్రెసువాదులు సమావేశం అయినా కావడం మంచిదన్నాడు శ్రీవాస్తవ. కాని, అయ్యదేవర కాశేశ్వరరావుగారు (మాజీ చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి) ఇందుకుకూడా ఆక్షేపణ తెలియజేస్తున్నారు. గాంధీజీని ప్రభుత్వం నిర్బంధించి యుంచడం చేతను; గాంధీజీ ఇటీవల ప్రభుత్వానికి వ్రాసిన లేఖలలో ఏముందో అమెరీ చెప్ప నిరాకరించడంవల్లను; ఇంటర్వ్యూలకు సహితం అనుమతి నీయకపోవడంవల్లను; కాంగ్రెసు నాయకుల విడుదలకై కాంగ్రెసేతర పార్టీలు మాత్రమే ఆందోళనచేయాలి గాని కాంగ్రెసు వాదులు చేయడం అనవసరం కనుకను; ప్రభుత్వ పాలసీలో యెట్టి మార్పు లేకపోవడంవల్లను — బయటున్న కాంగ్రెసువాదులు సమావేశం కావడం అనవసరమనీ, నిష్ప్రయోజనమనీ, ఉచితం కాదనీ కాశేశ్వరరావుగారు ప్రకటించారు. కాని, యీకారణాలన్నీ సమావేశంయొక్క అవసరాన్నే తెలియజేస్తున్నాయి. ఈరోజున ముందడుగు వేసే అవకాశం, దొరవ సామ్రాజ్యవాదుల చేతుల్లోనే ఉండిపోవడంవల్ల దేశస్వాతంత్ర్యాన్ని,ప్రజల శ్రేయస్సును కోరే కాంగ్రెసువాదు లందరూ సమావేశాలు జరిపి ప్రతిష్టంభనను అంతమొందించే కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడం అవసర మయింది. గాంధీజీ జైలు బయట ఉండి, బ్రిటిష్‌ప్రభుత్వం తనపాలసీని మార్చుకొని యున్నట్లయితే, నేడు కాంగ్రెసువాదుల సమావేశాల అవసరమే ఉండేదికాదు.

కాశేశ్వరరావుగారి వంటి దేశభక్తులు యీ విధంగా ప్రతిష్టంభనను అంతమొందించడానికి దొరవచేయ నిరాకరిస్తూంటే, అటు జాపాన్ ఏజంట్లయిన పంచమాంగదళంవారికి దేశంలో ఘాతుక కృత్యాలు జరపడానికి చక్కని వ్యవధి దొరికింది. జులై 24 వ తేదీ రాత్రి ఢక్కాలో (బెంగాల్) కామ్రేడ్ రమేశ్‌దాస్ గుప్తా అను నతనిని, 25 వ తేదీరాత్రి కామ్రేడ్ ఫణీన్ చక్రవర్తి అను నతనిని, పంచమాంగ దళ ముంటరులు వెనుకనుండివచ్చి కత్తులతో పొడిచారు. కామ్రేడ్ చక్రవర్తి 27 వ తేదీని మరణించాడు. ఈ ఘాతుక చర్యలు కేవలం రెండు ముఠాలమధ్య వైషమ్యాల ఫలితం అని కొందరు దేశభక్తులు భావిస్తున్నారు. కాని, యదార్థం ఏమంటే, సుభాస్‌బోస్ జపానుకు వ్యతిరేకంగా పనిచేసే దేశభక్తుల్ని హత్యచేయడానికి ప్రోత్సహించుతున్నాడు. కాబట్టి, యిది ఒకముఠాకు—మరొక ముఠాకు మధ్య వైషమ్యాల ఫలితం కాదు. ఫాసిస్టు దాస్యానికీ—దేశస్వాతంత్ర్యానికీ మధ్య నేడు జరిగే భీషణ సంగ్రామం.

అఖిలభారత కాంగ్రెసు కేంద్రం అనే బురఖాతో యీ పంచమాంగదళ హంతకులే కాంగ్రెసు వాదుల్ని అరాజకచర్యలకు ప్రోత్సహిస్తున్నారు. వారి దొంగ కరపత్రిలను నమ్మి మోసపోవద్దని కాంగ్రెసు వాదులందరికీ మావిజ్ఞప్తి. ప్రముఖకాంగ్రెసు నాయకులలో ఒకరైన కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఈ సందర్భంలో గావించిన ప్రకటన యీ పత్రిక ముద్రించబడియుంది. ఇదేవిధంగా యితర కాంగ్రెసునాయకులు కూడా ముందుకొచ్చి, కాంగ్రెసు వాదులలో జపాన్ ఏజంట్లకు ఎట్టి స్థానం లేకుండా చేయవలసిందని కోరుతున్నాం. జపాన్ సామ్రాజ్య ప్రభుత్వాన్ని తీసుకొచ్చే యేపనికి సహాయపడవద్దని మనవిచేస్తున్నాం. అప్పుడే బ్రిటిష్‌ప్రజాసామాన్యం మనజాతీయవాంఛను బలపరుస్తూ చేసే ఆందోళనకు సహాయం చేసినవారమౌతాం. 9—8—43

— కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

ప్రజల పురోగమనం • పంచమాంగదళ తిరోగమనం

అస్సాం అనుభవాలు

ప్రక్కనున్న జపాన్‌వాళ్ళు కేకవేస్తే ఇక్కడున్న పంచమాంగదళం 'ఓయ్' అని పలుకుతాయి. అస్సాం రాష్ట్రంలో [illegible] అటు బెంగాలు రాష్ట్రం. వేయి [illegible] కాపాడుకోవలసిన ఆ రాష్ట్రం కూడా అహార కరవుతో [illegible] ఇరుకున పడిపోయింది.

మేనెల మొదటివారంలో అస్సాంలోని [illegible] జిల్లాలో బియ్యం మణుగు 18 రూపాయలమ్మింది. [illegible] మణుగు రు 15. ఈ హెచ్చుదలలే జూన్ నెలలో 30, 35 రూపాయలకు పెరిగాయి. ఏ ధరలకయినా సరుకు దొరకటంలేదు. దీనికితోడు కిరసనాయిల్, బట్టలు, కాగితం, [illegible] అన్నీ అందని చెట్టు పళ్ళయిపోయాయి. వేసవి సెలవులు అయిన తరువాత గౌహతిలోని కాలేజీ తెరిస్తే చాలామంది విద్యార్థులు తిండికి, బట్టలకు, పుస్తకాలకు అయ్యే ఖర్చులను భరించుకోలేక ఇళ్ళకు తిరిగి పోవలసి వచ్చింది.

అన్నిటినీ మించిన విషాదగాథ బెంగాల్ నుంచి అస్సాంకు వెళుతున్న అభాగ్యుల అవస్థలు. తూర్పు బెంగాల్‌లోని ముస్లిం ప్రాంతాల ప్రజలు, పొట్టచేత్తో పట్టుకొని, [illegible] కోసం వెతుక్కుంటూ అస్సాంలోకి ప్రవాహంగా వస్తున్నారు. వీరిలో వందలకొలది ఆకలిమంటలను ఆగలేక దారిలోనే ప్రాణాలు విడుస్తున్నారు. [illegible] అనే చోట ఒకరోజు ఇలా చనిపోయిన వారు 18 మంది కనుపించారు.

ఎవరిమట్టుకు వారే

ఆరునెలల క్రిందట ఎవ్వరూ కూడా పరిస్థితులిలా అవుతాయని అనుకోలేదు. అస్సాం అధికపంటల ప్రదేశం — తిండికి కావలసినంత ఉంటుందని [illegible] వారు ప్రచారం చేశారు.

పరిస్థితులు కొద్దికొద్దిగా చెడడం ప్రారంభించేసరికి దొంగవ్యాపారులు ఆహారపదార్థాలన్నీ దాచేయడం ప్రారంభించారు. ప్రభుత్వం వేలయినా కదపలేదు. ప్రభుత్వంవారు మిలిటరీ అధికారులు, టీ పరిశ్రమలవారు, ఇతర పరిశ్రమలవారు అంతా ఎవరిమట్టుకువారు ఈ వ్యాపారుల చుట్టూచేరి ఇష్టం వచ్చిన ధరలకు కావలసినంత సరుకు కొనివేయడం ప్రారంభించారు. పరిస్థితి అంతా దొంగ వ్యాపారుల చేతిలోకి పోయింది — ప్రజలు ఆకలిమంటలు పాలయారు.

ఇక దోపిడీలు ప్రారంభమయాయి. కరీంగంజ్ సబ్‌డివిజనులోనే 7 చోట్ల దోపిడీలు జరిగాయి. హతిగంజ్‌లో స్థానిక వర్తకులనుండి స్వాధీనం చేసుకొన్న ధాన్యంకోసం ప్రభుత్వపు గుమాస్తాలు, పోలీసులు, యుద్ధం సాగించారు. సునామ్ గంజ్‌లో దాన్యం గుత్తవ్యాపారుల స్థావరాల్ని కొల్లగొట్టడానికి గ్రామస్థులు ప్లాను వేశారు.

అంతా అయోమయం

అస్సాంమంత్రివర్గం మెల్లమెల్లగా ఈవిషమ పరిస్థితుల్ని గుర్తించసాగింది. కాని, అస్సాం నుంచి బియ్యం ఎగుమతుల్ని నిషేధిస్తే అంతా చక్కబడుతుందని భ్రమపడింది. దొంగవ్యాపారుల్ని పట్టుకోడానికయినా వారికి ధైర్యం చాలిందికాదు. వాళ్ళనేమయినా చేస్తే ఇప్పుడు దొరుకుతున్న బియ్యంకూడా దొరక్కుండా మాయమయి పోతుందేమో అని బెదిరిపోయారు.

ఈ మంత్రివర్గం ఏర్పాటులకు ఇండియా ప్రభుత్వం ఇక మొట్టికాయ మొట్టింది — [illegible] నుంచి [illegible] ఎగుమతుల్ని నిషేధించకూడదు అని [illegible] ముందు ఆలోచించకుండా [illegible] మంత్రివర్గానికి చెంతా అయోమయమయింది. ఎవరికి తోచినట్లు వారు మాట్లాడటం మొదలెట్టారు. [illegible], "మా [illegible] ధాన్యం సమృద్ధిగా [illegible]" అని ప్రధానమంత్రి సైతం [illegible] పలికారు. [illegible] వచ్చి ధాన్యం [illegible] అవసరం [illegible] పోలీసుల, ప్రభుత్వ గుమాస్తాల [illegible] మంత్రి. మొత్తం మీద మంత్రివర్గానికి అస్త్ర విశ్వాసం అంతరించింది.

స్థానికోద్యోగుల ప్రవర్తన ఈమంత్రుల రాగానికి శృతివేసింది. సిల్హెట్ డిప్యూటీ కమీషనరు [illegible] లోని స్టాకు లన్నిటికీ సీళ్ల వేయడానికి. కాని ఈప్రయత్నంలో ప్రజల సహకారం అక్కరలేదన్నట్లు ప్రవర్తించాడు. దానితో, ఆతని ఉద్యోగుల [illegible] వల్ల ప్లాను తా భగ్నమయింది.

"ప్రజల సహకారం అవసరం"

ఇలా అధికారుల ప్లానులన్నీ భగ్నమయినప్పటికి - దీనివల్ల వారొక గొప్ప పాఠాన్ని నేర్చుకోగలిగారు. ఈసమస్యవిషయంలో ఏమి చేయాలన్నా ప్రజల సహకారం అవసరం అని గుర్తించారు.

సమిష్టి కొనుగోలు పద్ధతి ప్రకారం ప్రభుత్వమే సరుకు కొనడానికి ఏర్పాటు చేస్తున్నదని ప్రధానమంత్రి సాదుల్లా అసెంబ్లీలో చెప్పాడు. కామరూప్, గోలాఘట్‌లలో స్థానికాధికారులు ఆహారకమిటీలను స్థాపించడానికి ప్రోత్సాహమిచ్చారు. సిల్హెట్‌లో డిప్యూటీ కమీషనరు ఆహారకమిటీకి పూర్తిగా సహకారం చేస్తున్నాడు. కాచర్‌లో ఆహార సభలమీద నిషేధాన్ని రద్దుచేశారు.

ఇలా మెల్ల మెల్లగా అస్సాం ప్రభుత్వం ప్రజలవైపు తిరిగింది.

దీనితో చక్కని ప్రజా ఐక్యతను సాధించగల అవకాశం లభించింది. అయినప్పటికీ స్థానిక కాంగ్రెసు నాయకుల్లో ఎక్కువమంది నిస్పృహలోనే ఉన్నారు. కాని, ప్రజలతో కలిసి మెలిసి ఉండే సాధారణ కాంగ్రెసు దేశభక్తుల్లో ఈకరవుబాధలు కదిల్చాయి. ఆహార కమిటీల్లో చేరి ప్రజాసేవ చేయడానికి వీరు రోజురోజుకి ఎక్కువగా ముందుకు వస్తున్నారు.

లీగునాయకుల్లోకూడా కొందరు నిస్పృహతోనే ఉన్నారు. "లూటీలు జరగనీ — అప్పుడు ప్రభుత్వమూ, తిండిదొంగలూ దిగివస్తారు" అని వీరి ధోరణి. కాని, తక్కినవారిలో చాలమంది ఆహారకమిటీల్లో చేరుతున్నారు. దిబ్రుగర్‌లో 34 గురు ముస్లిం యువకులు వాలంటీర్లుగా పనిచేస్తున్నారు.

కాని, దేశభక్తులు పరిస్థితులకు తగినంత త్వరగా ముందుకు రావడంలేదు. ఎందువల్లనంటే అస్సాంను ఈనాడు ఆరాటపరుస్తున్నది ఒక్క ఆహారసమస్యే కాదు — ఆరాష్ట్రంలో చాల ప్రమాదకరమయిన పంచమాంగదళం ఉంది. జోర్హాట్ జిల్లాలో కాంగ్రెసు పోషలిస్టు దేశద్రోహులు, ప్రముఖకాంగ్రెసువాదులు కొందరిని బుట్టలో వేసుకొన్నారు. మరొక పంచమాంగదళంవారు "[illegible] భవనం దగ్గర ఆత్మహత్య చేసుకోడానికి ఒకలక్షమంది వలంటీర్లు తయారుకావాలని మహాత్ముడు సందేశమిచ్చాడు" అని ఒక కరపత్రం పంచారు. వీళ్ళు బోసు సింగపూరు రావడాన్ని చాల గొప్పగా ప్రచారం చేస్తున్నారు. ఈరెండు ముఠాలు ప్రజల్ని లూటీలకు రెచ్చగొడుతున్నారు. అయినా ఎక్కడెక్కడ ఆహారకమిటీలు బలపడుతున్నాయో అక్కడంతా ఈ [illegible] [illegible].

కమ్యూనిస్టులకృషి

వీరిని గతికి తెస్తున్నది కమ్యూనిస్టులు. రాష్ట్రమంతటా కమ్యూనిస్టులు ప్రజల్లో ప్రచారం చేస్తూ అస్సాం [illegible] ప్రమాదాన్ని [illegible] గుర్తించేలా [illegible], దేశభక్తులు [illegible] గుర్తించేలా చెప్తున్నారు.

[illegible] ప్రాంతంలో [illegible] ఆహార కమిటీ లేర్పడ్డాయి. 2500 మణుగుల ధాన్యాన్ని రైతులు ఈ కమిటీల స్వాధీనం చేశారు. కమిటీలు దీనిని తక్కువగా పంచుతున్నారు. [illegible] ఆహారకమిటీ సలహామీదనే రైతులు తమ ధాన్యాన్ని అమ్మడం జరుపుతున్నారు. [illegible] పట్టణంలో కమ్యూనిస్టులు ఇంటింటికి జరిపిన ప్రచారం ఫలితంగా వార్డు ఆహారకమిటీలు కూడా ఏర్పడ్డాయి. సప్లయి ఆఫీసరు రేషన్ పద్ధతి తరువాత [illegible]. వ్యవహార మంతా ఆహారకమిటీకే అప్పచెప్పేస్తానన్నారు. కమిటీ సంస్థానైనే వ్యాపారం సాగించడానికి [illegible] అంగీకరించాడు. గౌహతిలో కమ్యూనిస్టులకేంద్రం ఇతర [illegible] ఏర్పాటు చేసింది.

సిల్హెట్‌లో [illegible] కమ్యూనిస్టు, [illegible] సమిష్టిగా ప్రజల్ని కదుపుతున్నారు. [illegible] బియ్యం మణుగు రు 32 అమ్ముతూంటే ఇక్కడ [illegible] దేశభక్తులంతా [illegible] మణుగు రు 22 చొప్పున 500 [illegible].

కమ్యూనిస్టుల కృషి ఫలితాన్ని [illegible] చేయడానికి పంచమాంగదళం ప్రయత్నిస్తుంది. [illegible] కమ్యూనిస్టుల [illegible] ఒక [illegible] పత్రాన్ని పంచి పెట్టారు.

కాని, ఏదెన్ని చేసినా అస్సాంలో ప్రజా సంస్థల కృషిఫలితంగా ప్రజలు తీవ్రపరిస్థితుల నెదుర్కొంటున్నారు. ప్రభుత్వం కూడా ప్రజాసహకారాన్ని తీసుకొంటూంది.

★

అధికాహారోత్పత్తికి- బెంగాల్ రైతులు మార్గదర్శకులు

బెంగాల్‌లో ఆహారపదార్థాలసమస్య నానాటికి భీకరరూపం దాల్చుతోంది. నౌఖాలీజిల్లాలో [illegible] తిని జీవిస్తున్నారు. సరియైన ఆహారంలేక ఎంతోమంది మరణిస్తున్నారు. ఆహార పదార్థాలు పండించి ప్రజలందరికీ సప్లయిచేయవలసిన రైతులే భిక్షం ఎత్తుకోవడానికి నౌఖాలీవంటి పట్టణాలకు వలసపోతున్నారు. ఇట్టి పరిస్థితులే యితర జిల్లాలకు కూడా వ్యాపించకుండా వివిధజిల్లాలలో రైతు సంఘాలు రైతుల్ని అధికాహారోత్పత్తికి సమీకరిస్తున్నాయి.

20 వేల బస్తాల అదనపుపంట

దినాజపూర్ జిల్లాలో ఇతాహార్ అనే గ్రామం ఉంది. అక్కడ సుమారు 6000 బీఘాల బురదనేల నిరుపయోగంగా పడిఉంది. రైతులు బురదను బయటికి తొలగించి, ఫలవంతమైన ఆభూమిని సాగుచేయదలచారు. కాని వెంటనే చిక్కులు బయల్దేరాయి. ఆబురదనేలలో తమకు ప్రత్యేకంగా కొంత హక్కు లున్నాయంటూ 20 మంది రైతులు ముందుకొచ్చారు. ఆ 20 మంది యజమానుల్ని ఇతరరైతులు సమావేశపరచి, వారిలో దేశభక్తిని ఉత్తేజపరిచారు. కొంత హక్కుకంటే ప్రజల శ్రేయస్సుపై దృష్టిని కేంద్రీకరించాలని హెచ్చరించారు. వెంటనే వారు తమకున్న ఆస్తిహక్కును మరచిపోయి భూమిని సమిష్టి సాగుకు విడిచిపెట్టారు. కాని, చిక్కులు ఇంతటితో తీరలేదు. బురదనేలలో ఉన్న నీటిని తొలగించడానికి మురుగుకాలవలు తవ్వవలసివచ్చింది. ప్రక్కనున్న రైతులు యిందు కంగీకరించలేదు. రోడ్డుకు గండికొట్టడానికి వీల్లేదని యూనియన్‌బోర్డు అటంకపెట్టింది. కాని, రైతులు నిరుత్సాహపడలేదు. మురుగుకాలువలు తవ్వడానికి చక్కని ప్లాను ఒకటి తయారు చేసి, దేశభక్తి పూరితమైన కర్తవ్యాన్ని ఉభయులకు బోధించారు. వెంటనే వారు అంగీకరించారు. 250 మంది రైతు వాలంటీర్లు కార్యరంగంలో ప్రవేశించి, 2600 అడుగుల మురుగు కాలవను సునాయాసంగా తవ్వేశారు. రోడ్డుకు గండికొట్టి, గ్రామస్థులిచ్చిన వెదురుకొమ్మలతోను - గెడకర్రలతోను, చక్కని వంతెనను నిర్మించారు ; ఈసమిష్టి కృషిఫలితంగా రైతులు 60 వేల మణుగుల ధాన్యాన్ని (20 వేల బస్తాలు) అదనంగా పండించుతున్నారు.

30 బస్తాల విత్తనాలు లభించాయి

దినాజ్‌పూర్ జిల్లాలోనే [illegible] అనే గ్రామముంది. అక్కడ రైతులు [illegible] [illegible] మొదటిసారిగా 400 బీఘాల భూమి సాగు చేయబడింది. యీవిధంగా 3500 మణుగుల ధాన్యం పండింది. వెంటనే రైతు కార్యకర్తలు [illegible] తీవ్ర ప్రచారం చేశారు. ప్రతి రైతు రోజుకు 12 గంటలచొప్పున పని చేయడానికి ముందుకొచ్చాడు. ఈ దౌరవ స్థానిక యూనియన్ బోర్డు అధికారుల్ని ఆకర్షించింది. రెండోపంటకు 91 మణుగుల విత్తనాలు సప్లయి చేయబడ్డాయి. ఇదిగాక మరొక వెయ్యిరూపాయల విత్తనాలు కొద్ది రోజులలో యిస్తాం అని వాగ్దానం చేశారు. ఈ ఐక్య కృషికి జమీందారుకూడా ఆశ్చర్యచకితుడయి, రైతులకు ఉచితంగా 400 మణుగుల ధాన్యాన్ని యిచ్చివేశాడు.

తెగిపోయిన గట్టును బాగుచేశారు

జల్పైగురిలో ఒక పంటకాలువ గట్టు తెగిపోయి, చేలకు తగినంతగా నీటి సప్లయిలేదు. భూమి యెండిపోసాగింది. ఈ విషయాన్ని గురించి రైతులు చాలాసార్లు అధికారవర్గానికి చెప్పుకున్నారు. కాని, లాభంలేకపోయింది. రైతుసంఘవర్కర్లు రైతులలో ప్రచారంచేసి, రు. 100 చందాలు వసూలు చేశారు. దానితో తెగిపోయిన గట్టును బాగుచేయించారు. తత్ఫలితంగా, ఈయేడు 1250 బీఘాల భూమికి చక్కని నీటి సప్లయి లభించింది.

జల్పైగురిజిల్లాలోనే ప్రధాన్‌పరా అనే గ్రామానికి ఉపేంద్ర బర్మన్ ఒక జమీందారు. ఆతడు స్థానిక రైతుసంఘానికి 15 మణుగుల బియ్యం ఉచితంగా (మణుగు సుమారు రు 30) ఇచ్చి, తనకింద ఉన్నభూమిని ఒక్క అంగుళం కూడా ఖాళీగా ఉంచకుండా సాగుచేయిస్తానని వాగ్దానం చేశాడు. దేశభక్తియుతమైన తమ కర్తవ్యాన్ని జమీందార్లుకూడా నిర్వహించుతారనడంలో సందేహం యేముంది ?

రంగపూర్‌లో గ్రామైక్యత

నాడియాజిల్లాలో ప్రతియేడు వరదలవల్ల కొన్ని గ్రామాల పంట నష్టం అవుతోంది. ప్రభుత్వాధికారులు యేటిగట్లుగాని, కాలువగట్లుగాని, కట్టించలేదు. కాని, ఈసంవత్సరం రైతులు ప్రభుత్వాధికారులపైఆధారపడకుండా, కార్యరంగంలో ప్రవేశించారు. 6 గ్రామాల రైతులు రంగపూరుకు బయల్దేరివచ్చి, [illegible] గర్ కాలువకు పెద్దగట్టు ఒకటి కట్టారు. ఈవిధంగా వారు 600 యకరాల భూమిని వరదలనుండి రక్షించి, పంటను ఎక్కువ చేశారు. హరినారాయణపూర్ అనే మరొక గ్రామంలో రైతులు స్వయంగా ఒక పంటకాలువ తవ్వుతున్నారు. దీనిఫలితంగా, ఈయేడు 1000 యకరాల భూమి అదనంగా సాగుచేయబడ్తుం.

కరువుక్యాంపుల్లో కూలీలఅగచాట్లు

కర్నూలు జిల్లాలో 7 కరువు నివారణ క్యాంపులున్నాయి. వాటిలో సుమారు 80 వేల మంది కూలీలు - మేస్త్రీలు పనిచేస్తున్నారు. ధెరెణిల్లు క్యాంపులో జులై 18 వ తేదీని 873 గురు పురుషులు, 1488 గురు స్త్రీలు, 337 గురు పిల్లలు పనిచేశారు. పురుషునికిచ్చే కూలి రోజుకు 0-5-3; స్త్రీకి 0-4-0; పిల్లవానికి 0-3-0. కాని, స్టోర్సులో బియ్యంగాని, ధాన్యంగాని, దొరకడంలేదు. అందువల్ల యితర గ్రామాలనుంచి షావుకార్లు సర్కారుచే హెచ్చుధరలకు ధాన్యంకొని తెచ్చుకుంటున్నారు. అవి కూలీల తిండికి సరిపోక, సగం కాలిన కడుపులతో వస్తున్నారు. ఇందువల్ల రోడ్డుపనులు - మట్టిపనులు సక్రమంగా సాగుటలేదు.

దీనికితోడు కరువునివారణ క్యాంపులలో మేస్త్రీలు, కోల్కారులు కూలీలపట్ల అతి క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. హాజరైనవారి సంఖ్య ఒకటి. హాజరుబుక్కులో ఉండే సంఖ్య మరొకటి. 80 మంది కూలీలు పనిచేస్తే, 95 గురు చేసినట్లు హాజరుబుక్కులో రాసి, కూలిడబ్బులు 95 గురికి యిచ్చినట్లు చూపుతున్నారు. ఇంతేకాదు. 95 గురు కూలీలు చేయవలసిన పనిని 80 మందిచేత చేయిండచి, పూర్తిగా చేయలేనప్పుడు వారికిచ్చే కూలి డబ్బులలో కోతకోస్తున్నారు. ఇట్టి అన్యాయం చేసినందుకు అగ్రహారం క్యాంపులో ఒక మేస్త్రీని మాత్రం అధికారులు తొలగించారు. మేస్త్రీలు, కోల్కారులు చేసే అక్రమాలవల్ల ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం సొమ్ములో కొంత దుర్వినియోగంజరగడం, అటు కూలీల కడుపులు మాడ్చి కరువుపనులకు భంగం కలుగడం, జరుగుతోంది. కూలీలు రోజులో తాము పూర్తిచేయవలసిన మట్టిపనిని పూర్తి చేశామని చెప్పుకోడానికి గుట్టగా పడివున్న మట్టిలో కొంతభాగాన్ని దొంగిలించి పారపోయడం కూడా జరుగుతోంది. ఇది ఆఫీసర్లు చూచినప్పుడు యిక చెప్పనవసరమే లేదు. జులై 16-18 తేదీల మధ్య ధెరెణిల్లు క్యాంపులో 20 గ్యాంగుల కూలీలకు కూలి సగం తగ్గించబడింది!

ఇక సమిష్టి భోజనశాల విషయం. కొంతమందిపిల్లలకు, ముసలివాళ్ళకు, బలహీనులకు, కూలి డబ్బులకు బదులుగా సమిష్టి భోజనశాలలలో తిండి పెడతారు. ధెరెణిల్లుక్యాంపులో రోజూ 900 మంది యిలా భోజనం చేస్తారు. వీరిలో మళ్ళీ ఎ, బి, సి తరగతులుంటాయి. వారికైనా యివ్వవలసిన రేషను పూర్తిగారాదు. వార్డెన్లకు, కిచెన్ సూపరింటెండెంటుకు తెలియాలి మిగిలింది యేమైపోతూందో. ఇక 1 సంవత్సరంలోపు శిశువులస్థితి చూస్తే, కడుపు తరుక్కుపోతుంది. అసలే తల్లులవద్ద పాలు చాలినన్ని ఉండవు. అనేకమంది దగ్గర అసలే వుండవు. ప్రభుత్వం యీ శిశువులకు పాలకు 1 కానీ, నూనెకు 1 కానీ, నిర్ణయించింది. ఆ అర్ధణా అయినా అసలుక్యాంపులలోనూ యిస్తున్నారా అంటే, లేదు. నూనెకు యివ్వవలసిన కానీ యివ్వక కొట్టేస్తున్నారు.

క్యాంపులబయట ఉండే రైతుల విషయం. వీరు వరుసగా కరువులకు గురియై, ఆర్ధికంగా నష్టపడుతూ, వ్యవసాయాన్ని ఏవిధంగాను వృద్ధిచేయలేకున్నారు. కరువు నివారణచట్టం ప్రకారం (ఫామిన్‌కోడ్) వీరికి ప్రభుత్వం ఎరువులకు, విత్తనాలకు అప్పులిచ్చి ప్రోత్సహించవలసియుండగా, రైతులీ సదుపాయాన్ని పొందలేకపోతున్నారు.

క్యాంపులలోను, బయట, ఇట్టి దారుణ పరిస్థితులుంటే, భేదులు, స్ఫోటకం మొదలైన వ్యాధులువచ్చి ప్రజలు నశించుతున్నారంటే ఆశ్చర్యం ఏముంది! సరియైనవైద్యసహాయం కూడా లేదు యీ నిర్భాగ్యజీవులకు. ధెరెణిల్లు క్యాంపుచుట్టు ప్రక్కల గ్రామాలల్లోస్ఫోటకం, భేదులవల్ల 60 మంది వరకూ మరణించారు.

రాయలసీమ ప్రజలు యీవిధంగా దిన దినగండంగా గడుపుతున్నారు. ఆంధ్ర ప్రజానీకం తమ సోదర సోదరుల రక్షణార్ధం చురుకుగా సహాయం చేసి, తమ విద్యుక్త కర్తవ్యాన్ని నెరవేర్చాలి. ప్రభుత్వం వెంటనే కనీసం యీ క్రింది చర్యలను పూనుకోవాలి:—

1. స్టోర్సు మేనేజిమెంటును కంట్రాక్టు దారులనుండి ప్రభుత్వమే తీసుకోవాలి. క్యాంపులలో పనిచేసే వారందరికి యీ స్టోర్సులో ధాన్యాన్ని సప్లయి చేయాలి. నెలరోజులకు సరిపోయే ధాన్యాన్ని స్టోర్సులో నిలవవుంచాలి.

2. కిచెన్‌లో యిచ్చే ఇండెంటును తనిఖీ చేస్తూ, రేషనుపదార్థాలు వంటపాత్రలలో వేయువరకు చూడ్డానికి కరువునివారణకు పనిచేసే స్థానిక ప్రజాసంస్థల సహకారం పొందాలి.

3. మేస్త్రీలు, కోల్కారులుచేసే అన్యాయాలను అరికట్టడానికి కరువునివారణకై పనిచేసే ప్రజాసంస్థల సహకారం తీసుకోవాలి.

4. కూలీరేటు పురుషులకు 0-5-3 నుండి 0-7-0 వరకూ పెంచాలి. స్త్రీలకు, పిల్లలకు కూడా ఆప్రపోర్షన్ ప్రకారం హెచ్చించాలి.

5. వారానికొకసారి డాక్టరు పరీక్షచేసి, గర్భిణీస్త్రీలు - రోగులు - ముసలివారు మొదలైన వారికి ఉచిత ఎంవెన్సు యిచ్చే ఏర్పాట్లు అతడేచేయించాలి. స్ఫోటకం, భేదులు మొదలైన జాడ్యాలకు తగిన చికిత్స వెన్వెంటనే చేయాలి.

6. శిశువులకు రూలుప్రకారం నూనెకు యివ్వవలసిన 1 కానీ యిచ్చివేయాలి.

7. కరువుపీడిత గ్రామాలకు ఎరువులకు విత్తనాలకు ప్రభుత్వం అప్పులీయాలి.

8. పశువులకు మేతసప్లయి సక్రమంగా జరిగే సదుపాయం కలిగించాలి.

రాయలసీమ నిధి

జమ

క్రిందటిసారి ప్రకటించిన జమలు	6428- 7-8
ఆత్మకూరు మహిళాసంఘం	60 -0-0
రాయనపేట కమ్యూనిస్టుపార్టీ సెల్లు ద్వారా	72-13-0
లావేరు గ్రామ బాలసంఘం	2- 3-0
బెజవాడ టౌన్ కమ్యూనిస్టు కమిటీ	1-15-6
నెల్లూరులు వ్యవసాయకూలీసంఘం	2- 0-0
కయ్యూరు కోసరేటివు యూనియన్ సభ్యులు	5- 8-0
మునగాల రైతుసంఘంద్వారా	20- 3-6
బెజవాడ ఫ్యాక్టరీవర్కర్సు యూనియన్	40- 0-0
తెనాలితాలూకా రైతుసంఘం	175- 0-0
గన్నవరం తాలూకా కల్చరల్‌దళం	61- 0-0
రమణక్కపేట యువజనసంఘం	10- 0-0
కోటకోట కమ్యూనిస్టు కమిటీ	5- 8-0
చింతలపాడు గ్రామరైతుసంఘం	20- 0-0
రైలులో వసూళ్ళు	8- 0-0
కురుమద్దాలిలో వివాహ సందర్భమున	20- 0-0
వెలగోదులో వివాహ సందర్భమున	5- 0-0
పోతురెడ్డిపల్లినుండి	1- 0-0
వెలగోదునుండి	6- 5-0
బాహుబలేంద్రగూడెంనుండి	3- 0-0
తాడేపల్లిగూడెంనుండి	1- 0-0
పల్లాం గ్రామంనుండి	6- 0-0
ఏలూరునుండి	20- 0-0
పెమ్మేరునుండి	4-14-0
గుంటూరునుండి	2- 7-0
మధిరనుండి	10- 4-0
ఒకవర్కరుకు పంపినదివాపసు	20- 0-0
మొత్తం	7012- 7-8

ఖర్చు

క్రిందటిసారి ప్రకటించినఖర్చులు	5377- 9-0
అనంతపురం జిల్లా సంఘంద్వారా వర్కర్లకు	17- 0-6
చినహొత్తూరలోని వలంటీరుకు	20- 0-0
కడపజిల్లా వలంటీరుకు	20- 0-0
కర్నూలుజిల్లా వలంటీరుకు	25- 0-0
హాలాద్విలోని ముగ్గురుకు	60-12-0
ఉరవకొండలోని వర్కరుకు	25- 6-0
పత్తికొండ తాలూకాలో యిద్దరు వాలంటీర్లకు	50-10-0
మొత్తం	5596-14-6
నేటినిల్వ	1415- 9-2

సవరణ

7-7-43 ప్రజాశక్తిలోని జమలలో ఆత్మకూరు తాలూకా రైతుసంఘము పేరనున్నది రు 48-14-0 లు ఆత్మకూరు మహిళాసంఘమని ఉండాలి.

బెజవాడ, 4-8-43. } నండూరి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

★

రాయలసీమ "డే"

రాయలసీమ కరువు బాధితుల సహాయార్థం ఆంధ్రమహాసభాధ్యక్షులైన వల్ విజయాగారు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటించిన ఆదేశానుసారం యీనెల 1 వ తేదీని అనేకచోట్ల బహిరంగసభలు, ఊరేగింపులు జరిగాయి. 8-8-43 వరకు వచ్చిన రిపోర్టులప్రకారం ఈక్రింద వివరించబడిన సొమ్ము వసూలయింది.

గ్రామం	వసూలు		
ఖమ్మంమెట్టు(నైజాం)బ్రిటిష్ రు.	401	0	0
రాజమండ్రి (తూ॥ గోదావరి)	5	10	10
కొత్తపల్లి ..	5	12	6
ఏలూరు (ప॥ గోదావరి)	246	4	6
పోలమూరు ..	49	0	0
కైకరం ..	200	0	0
ఎండగండి ..	116	0	0
కాటూరు (కృష్ణా)	10	0	0
రావులపాడు ..	1	11	3
కవులూరు ..	1	10	2
నూజవీడు ..	9	10	0
వెంట్రప్రగడ ..	23	0	0
వెల్దిపాడు ..	5	5	0
గన్నవరం ..	80	6	3
మంగళాపురం ..	13	0	0
పేదకలపూడి (గుంటూరుజిల్లా)	50	0	0
కర్నూలు	85	11	3

ఇవిగాక, యీ క్రింది గ్రామాలలో బట్టలు, బియ్యం, ధాన్యం వసూలుచేసి, వాటిని రాయలసీమకు పంపించబోతున్నారు:—

ఏలూరు: 280 బట్టలు, 200 శేర్ల బియ్యం.
పోలమూరు: 6 బట్టలు, (మిగతా వివరాలం)
కైకరం: 270 బట్టలు, 2 బస్తాలబియ్యం
గన్నవరం: 1 బస్తా 7 మానికలబియ్యం, 75 బట్టలు.
కాటూరు: 5 చిలపల నూలు.
వింజరంపాడు: 4 బస్తాలబియ్యం, బట్టలు.
వెంట్రప్రగడ: 4 బస్తాలధాన్యం, 1½ బస్తా బియ్యం, రు. 30 విలువగల బట్టలు.
పేదకలపూడి: 7 మానికల 3 సోలల బియ్యం, 2 బట్టలు.
కర్నూలు: 43 బట్టలు, 11 పళ్ల బియ్యం 3½ పళ్ల జొన్నలు

దేశ రక్షణకు రైతులు చూపే మార్గం

కృష్ణాజిల్లాలో 'కె' విమానాశ్రయ నిర్మాణానికి కొత్తగా క్రాసురోడ్డు ఒకటి వేయవలసివచ్చింది. దాన్ని 2 లక్షల 85 వేలకు కంట్రాక్టుకు ఇచ్చారు. పని పూర్తి చేయుటకు 500 బండ్లు కావలసివచ్చాయి. బండ్లను కమాండీరు చేయవలసిందని జిల్లాకలెక్టరును కంట్రాక్టరు కోరాడు. కలెక్టరు తాలూకారైతుసంఘంయొక్క సహకారాన్ని తీసుకుంటే, కమాండీరింగు అవసరముండదని జవాబిచ్చాడు. కంట్రాక్టరు తాలూకారైతుసంఘంయొక్క సహాయాన్ని కోరాడు. దేశరక్షణకై రైతులు తమ కర్తవ్యాన్ని తప్పక గుర్తించుతారనీ, ఎన్నిబండ్లయినా కట్టడానికి సిద్ధంగా ఉంటారనీ, రైతుసంఘ వర్కర్లు జవాబిచ్చారు. తాలూకారైతుసంఘ కార్యదర్శి చుట్టుపట్ల గ్రామాలకు పోయి, బండ్ల రైతుల్ని సమావేశపరచి, దేశరక్షణయొక్క ప్రాధాన్యతను గురించి వారిచే ఒప్పించి, ఒక్కొక్క గ్రామానికి కోటా లిచ్చాడు. ఆరోజునుండి (29—7—43) బండ్లు వచ్చి పనిచేస్తున్నాయి.

29 వ తేదీని తెల్లవారేసరికి చుట్టుపట్ల ఉన్న 11 గ్రామాలనుండి 500 బండ్లు వచ్చి చేరాయి. ఎక్కడ చూచినా రహదారీ కిరువైపుల ఎర్రజెండాలతో అలంకరించబడిన బండ్ల కోలాహలమే! ఉదయం 10 గంటలయేసరికి బండ్లన్నీ 10 ఫర్లాంగుల పొడవున బారులు తీరి "దేశరక్షణకు సాగిరండు" మొదలయిన నినాదాలు గల ఎర్రగుడ్డలతోను, ఎర్రజెండాలలోను, అలంకరించబడి బండ్లు పనిచేయవలసిన క్వారీని చేరుకున్నాయి. ఊరేగింపు జరిగినతరువాత బహిరంగసభ జరిగింది. విమానాశ్రయంమీద పంచమాంగదళానికి యెట్టి ప్రవేశము లేకుండా కాపాడవలసిందని హెచ్చరిస్తూ తాలూకా రైతుసంఘ కార్యదర్శి ఉపన్యసించాడు. సభలో ప్రతిగ్రామం నుండి ఒకరిద్దరు లేచి, బండి 1కి రు. 0-8-0 చొప్పున రైతుసంఘానికి విరాళం యిస్తామని వాగ్దానం చేశారు! రైతు తన కుటుంబాన్ని యెలా పోషించుకుంటాడో, అలాగే రైతుసంఘాన్ని కూడా పోషించుకోవాలనీ, ప్రతి రైతు రైతుసంఘంలో చేరి బలపరచాలనీ, ఒకముసలిరైతు ఉత్సాహంతో హెచ్చరించాడు.

'కె' విమానాశ్రయపు రైతులు భారతదేశ రైతాంగానికి మార్గం చూపుతున్నారు

★

మునగాల జమీన్‌రైతు మహాసభ

మునగాల పరగణా తృతీయ రైతు మహాసభ జులై 28, 29 తేదీలలో కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి కాట్రగడ్డ రాజగోపాలరావుగారి అధ్యక్షతన రేపాలలో జయప్రదంగా జరిగింది. వివిధగ్రామాలనుండి 50 మంది ప్రతినిధులు, 3000 మంది స్త్రీ పురుషులు, మహాసభకు వచ్చారు.

రైతులకు - జమీందారుకు మధ్యజరిగిన రాజీ షరతులు అమలుజరిపేలాగు చూడవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం గావించబడింది.

కార్మికలోకం

ఈనాడు రాష్ట్రంలో అనేకచోట్ల కలరా వ్యాపించిఉంది. ఈ పరిస్థితుల్లో మునిసిపల్ పనివారల ప్రాధాన్యత ఇంతంతకాదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి వీరెప్పుడూ సిద్ధంగా ఉంటారు. అధికారవర్గం కూడా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి కార్మికుల సహకారం పొందవలసి యుంది.

ఉదాహరణ. రాజమండ్రిలో కలరావల్ల వదిమంది చనిపోయారు. వెంటనే 40 మంది మునిసిపల్ పనివారు దళాలుగా ఏర్పడి, పట్టణంలో ఎక్కడా మురికి ఉండకుండా శుభ్రం చేస్తూ, కలరా రాకుండా కాపాడుకోగల పద్ధతుల్ని ప్రజలకు తెలుపడం ప్రారంభించారు. ఆరోగ్య శాఖ అధికారులు వీరి కృషికి పూర్తిగా తోడ్పడుతున్నారు. కమ్యూనిస్టుపార్టీ, కార్మిక సంఘాలుకూడా వీరికి తోడ్పడుతున్నాయి.

ఇక్కడ ఇలా ఉంటే, విశాఖపట్నంలో అధికారుల వైఖరి దీనికి వ్యతిరేకంగా ఉంది. విశాఖపట్నంలో కూడా కొద్దిగా కలరా ఉంది. "పట్టణ ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మాది" అని మునిసిపల్ పనివారు చాటుతున్నారు. మేం పూర్తి సేవ చేయడానికి తగిన సౌకర్యాలు కలిగించాలన్నారు. తమకు అనుకూలమయిన సమయంలో బియ్యం సప్లయి చేయించాలనీ, విమాన దాడులనుండి మంచి రక్షణలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అధికారులు ఈకోరికల్ని పెడచెవిని పెడుతున్నారు. గతనెల 30 వ తేదీని బియ్యం దొరక్కపోవడంవల్ల చెత్తబళ్ళ పనివారు రెండు గంటలు పని మానేశారు.

విజయనగరంలోకూడా అధికారులు ఇలాగే ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అలవెన్సువిషయంలోను, బియ్యంసప్లయి విషయంలోను చాల అవస్థ పెడుతున్నారు. అడుగుతే, సమ్మెచేస్తే చేసుకోండని దబాయిస్తున్నారు. పనివారు విసుగెత్తి సమ్మెకు సిద్ధపడ్డారు. కాని కమ్యూనిస్టులు సమ్మె రాకుండా కాపాడారు. మునిసిపల్ పనివారి సమ్మెవల్ల కలిగే ప్రమాదాలను అధికారులు గుర్తించాలి.

ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ అండ్ లోకల్ బోర్డు వర్కర్సు జనరల్ మీటింగు రాజమండ్రిలో, కామ్రేడ్ సి వి కె రావుగారి అధ్యక్షతక్రింద జరిగింది. నేటి పరిస్థితుల్లో కార్మికులు ఉపయోగించవలసిన ఆయుధం సమ్మె కాదనీ, నూటికి నూరుమంది సభ్యత్వ బలంతోను, ప్రజల సానుభూతి సహకారాలతోను కార్మికులు తమ ఇబ్బందుల్ని తీర్చుకోవాలనీ, ఈసమావేశం తీర్మానించింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంద్వారా దేశరక్షణను బలపరచవలసిన బాధ్యత పనివారిదన్నారు.

జాతీయ నాయకులను విడుదల చేయాలని, అలవెన్సు పెంచాలని తీర్మానాలు చేశారు.

బెజవాడ ఫ్యాక్టరీవర్కర్సు యూనియన్ సమావేశం

బెజవాడ ఫ్యాక్టరీవర్కర్సు యూనియన్ ప్రథమవార్షికోత్సవం ఈ నెల మొదటి తేదీని కామ్రేడ్ సి. వి. కె. రావుగారి అధ్యక్షతను జరిగింది. కామ్రేడ్ జొన్నలగడ్డ సత్యనారాయణగారు సమావేశాన్ని ప్రారంభించారు. రాయలసీమకు సహాయంచేయుట గురించి ఒక తీర్మానం, కార్మికులహక్కుల్ని అరికడుతూ యజమానులు ప్రవర్తించుటను ఖండిస్తూ మరొకతీర్మానం, బట్టల కంట్రోలు పద్ధతిని భగ్నం చేయడానికి మిల్లు యజమానులు చేస్తున్న కుతంత్రాలను బహిరంగపడుస్తూ యింకొక తీర్మానం చేశారు.

ఈనాడు అధికోత్పత్తియొక్క అవసరాన్ని గుర్తించి యజమానులు, కార్మికులు కలిసిమెలిసి కృషిచేస్తేనే కరువుబాధలు తీరడం, దేశరక్షణ జయప్రదంగా సాగడం, జరుగగలవని తీర్మానించారు.

రైల్వేకార్మికుల ఇబ్బందులు

బెజవాడ లోకోషెడ్డు బొగ్గుకూలీలమీద అధికారుల దౌర్జన్యం ఎక్కువవుతున్నాయి. దేశరక్షణ కర్తవ్యాన్ని గుర్తించి ఈ కూలీలు శక్తినంచనలేక పనిచేస్తున్నా పెత్తనంచెలాయించడమే పనిగావున్న కొందరు కొట్టడం తిట్టడం సాగిస్తూ, పంచమాంగదళానికి అనుకూలంగా ప్రవర్తిస్తూ. ఈమధ్య ఫ్యూయల్ కీపరు అసిస్టెంటు లక్ష్మయ్య అనే కూలీని మంచినీరు తాగివస్తే కొట్టాడు. లింగప్ప అనే కూలీ బొగ్గుకట్ట ఎత్తడానికి రెండో మనిషి సహాయంకోసం నిలుస్తే, కింద పడతోసి తన్నాడట ఈ అధికారి. కార్మికులు ఈ చర్యల్ని ఏకగ్రీవంగా ఖండించారు.

పాకాల రైల్వే కార్మికులు 25-7-43 న సమావేశమై, దేశరక్షణ విషయంలో రైల్వే కార్మికులు నిర్వర్తించవలసిన బాధ్యత ఎంతో ఉన్న ఈ పరిస్థితుల్లో వారి గ్రేడు, జీతం తగ్గించి, కొత్త సర్వీసు అగ్రిమెంటులు తీసుకుంటున్న అధికారుల చర్యను ఖండిస్తూ, వెంటనే ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

విద్యార్థులు - యువకులు

అమలాపురం తాలూకా యువజనసంఘ కార్యకర్తల సమావేశం నిన్న మధ్యాహ్నం 4 గంటలకు కామ్రేడ్ దామిశెట్టి పార్థసారధి అధ్యక్షతన అమలాపురంలో జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులకు తగిన కార్యక్రమం గ్రామయువజన సంఘాల నిర్మాణం గురించి చర్చించారు. నూతన కార్యవర్గానికి కామ్రేడ్ గారపాటి లక్ష్మణరావు కార్యదర్శిగను 5 గురిని సభ్యులుగను ఎన్నుకొనిరి.

పడవ ప్రమాదంలో దుర్మరణానికి గురియైన యువకుడు కామ్రేడ్ భూపతి వెంకటరత్నం (ఏలూరు) కై సానుభూతి తెలిపారు.

కృష్ణాజిల్లా విద్యార్థి మహాసభ పామర్రులో అగస్టు 28, 29 తేదీలలో

ఈ మహాసభకు యం. రాధా[illegible] ఎం. ఏ గారు అధ్యక్షులుగాను [illegible] మేడ[illegible]త్తి [illegible]రరావుగారు ప్రారంభకులుగాను ఆహ్వానింపబడిరి.

ఈ మహాసభలో స్పోర్ట్సు, ఈత, చిత్రవిచిత్ర వేషాలు, సంగీతము, చిత్రకళా ప్రదర్శనము మొదలైన పోటీలుంటాయి. పోటీలలో గెలిచినవారికి బహుమానము లివ్వబడును.

జిల్లా, రాష్ట్ర మహాసభలకు డెలిగేట్లు ఎన్నికలు, స్థానిక సంఘాలు 15 వ తేదీ లోపున జరుపవలెను.

డెలిగేట్లకు వసతులు ఏర్పాట్లుచేయబడును. డెలిగేట్లందరు పామర్రు 27 వ తేదీ సాయంకాలమునకే రావలయును. డెలిగేట్లు వచ్చునప్పుడు కల్చరల్ దళాలు, స్పోర్ట్సు దళాలు తీసికొని రావలయును.

—కాట్రగడ్డ వెంకటప్పయ్య, జిల్లా విద్యార్థిసంఘ కార్యదర్శి.

ఆంధ్రదేశంలో కరువుబాధలు

కృష్ణపవాళలో కటకట లాడుతూన్న రాయలసీమలో ఒక జిల్లా అనంతపురంజిల్లా. ఆ జిల్లాలోని ఏదిరితాలూకాలో ఇంకనకుంట గ్రామందగ్గిర ఇద్దరు షావుకార్లు లోగడ బియ్యం దగ్గాలోని నిలవజేసి, ఇప్పుడు విపరీత ధరలకు అమ్ముతున్నారు. కంట్రోలు ధరకన్నా ఈ ధరలు ఎక్కువగా ఉండడంవల్ల ప్రజలు కొనలేకపోతున్నారు. పరిస్థితుల్లో ఈ సంధ్య పొరుగూరి వర్తకు డొకడు ఈ షావుకార్ల దగ్గర 27-7-43 న 9 బస్తాల బియ్యం కొనుక్కొని పోతూంటే దారిలో అన్నార్తులు దోచుకున్నారు. ఇలాదోచుకున్నవారిలో కొందరు పోలీసులు రాగానే ఇల్లు వాకిళ్లు విడిచి పారిపోయారు. కొందరు అరెస్టయారు.

ఈ తాలూకాలోనే కొన్ని గ్రామాల్లో తహసీల్దారు ఉన్నవారి దగ్గర్నుంచి ధాన్యం స్వాధీన పరుచుకొని బీదలకు పంచాడు. ఇది తెలుసుకొని ఎనమలవాండ్ల పల్లెలో ఒక ధనిక రైతు ధాన్యం దాచేశాడు. దీనిని కనిపెట్టి బీదలా ధాన్యాన్ని దోచుకున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా అనేక ప్రాంతాల్లో చిన్న చిన్న దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయని తెలుస్తూంది.

ఆకలి తీర్చుకోబోతే

గుంటూరుజిల్లాలోని వినుకొండలో ప్రజలు ఆందోళనచేయుగా నెజాం వచ్చజొన్నలు చౌక అంగడిలో అమ్మడం మొదలెట్టారు. వీటితో ఆకలితీర్చుకోబోతే విరేచనాలు, కడుపు మంటలు పట్టుకున్నాయి. "వీటితో మమ్మల్ని చంపకండిబాబూ - సజ్జలో, వరిగెలో ఒక్కపూటైనా పెట్టండి, బతుకుతాం" అని ఎంతో దీనంగా ప్రజలు గోలెడుతున్నారు. చౌకంగళ్ళ అధికారి కొద్ది మంది మాత్రమే వస్తున్నారు. అధికార్లు "సరేచూస్తాము" న్నారేగాని ఇంతవరకేమి చేయలేదు. అలస్యంవల్ల ప్రజల ప్రాణాలకు, శాంతికి కలుగగల ప్రమాదాన్ని అధికార్లు గుర్తించాలి.

పరిష్కారానికి కృషి

కృష్ణాజిల్లా ఆహారకమిటీ ఈనెల రెండో తేదీని జనాబ్ మహబూబ్ ఆలీబేగ్‌గారి అధ్యక్షతక్రింద సమావేశ మయింది. సాగుకు లాయకైన బంజరుభూముల్ని బీదరైతులకు, భూముల్లేని వ్యవసాయకూలీలకు ఇవ్వాలని తీర్మానించారు. జమీందారీ బంజర్లనుకూడా అధికాహారోత్పత్తికి సాగుకుతేగల ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. ఈ విషయమై జమీందార్లతో చర్చించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. పెనాల్టీలు, నీటిసరఫరా ఇబ్బందులను గురించి, త్వరలో బెజవాడ రానున్న ప్రభుత్వ సలహాదారుడు సర్. హుడ్‌కి జిల్లా పరిస్థితులను తెలుపుతూ నివేదిక నివ్వాలని తీర్మానాలు జరిగాయి.

తూర్పుగోదావరి జిల్లాలో ముంగండలో శ్రీ షక్కలి భీమశంకరంగారి అధ్యక్షతను ఆహారసభ జరిగింది. ఆహార కమిటీలో సభ్యులను పరిగా చేర్పించడానికి కొందరిని ఏర్పాటుచేశారు.

ఆజిల్లాలోనే ఉప్పాడ గ్రామంలోకూడా ఆహారసభ జరిగింది. ఈ సభలో 27 గురు ప్రముఖులతో ఒక ఆహారకమిటీని ఏర్పరచారు. గ్రామంలో చౌకడిపోకోసం ప్రయత్నించడానికి తీర్మానించారు. దీనికోసం సభలోనే సుమారు 1100 రూపాయిలు వసూలయాయి.

చుండూరు వెంకటరెడ్డిగారి ఫౌండ్రీలో విషమ పరిస్థితులు

"మేము దేశభక్తితో, ప్రజలక్షేమం కోసం పాటుపడడానికి సిద్ధంగావున్నాం. కాని మా యజమాని మా కృషికి అంతరాయం కలిగిస్తున్నాడు. మమ్మల్ని వేధిస్తున్నాడు. సానుభూతి, సహకారాలతో మాకు అండగా నిలవండి." అని బెజవాడ ప్రజలకు చుండూరు వెంకటరెడ్డి ఫౌండరీ పనివారల విజ్ఞప్తి.

కరువు కాటకాలు నానాటికి పెరుగుతూన్న ఈ రోజుల్లో ఈ ఫౌండరీయొక్క ప్రాధాన్యత ఇంతంతకాదు. ధాన్యం మిల్లులకు కావలసిన జల్లెడలను ఉత్పత్తిచేసి మార్కెట్లకు బియ్యం అందించడానికి, బస్సులకు కావలసిన బొగ్గు మిషన్లను తయారుచేసి రాకపోకల సౌకర్యాలకు సాయంచేయడానికి, నూనె ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రాలను తయారు చేయడానికి, ఈ ఫౌండరీ ఎంతైనా ప్రయోజనకారి. ఇలాంటి పరిశ్రమ ఆగిపోకుండా సాగడం ఈనాడు ప్రజల సౌకర్యాలకు, మిలిటరీ కార్య కలాపాలకు ఎంతో ముఖ్యం. పరిశ్రమను కొనసాగించడమే కార్మికుల ముఖ్య ఆశయం. సంఘశక్తిని బలపరచుకొని ఎక్కువ కృషిచేయాలనే ఉద్దేశంతో కార్మికులు యూనియన్‌లో చేరారు. అప్పటినుంచి చుండూరు వెంకటరెడ్డి కార్మికులమీద కత్తిగట్టాడు. కరువుభత్యం ఇవ్వమని ప్రభుత్వం సలహాఇచ్చినా ఈయన ఇవ్వడంలేదు. ఏవారంజీతాలు ఆవారంఇవ్వడం లేదు. జబ్బుచేసినా సెలవులులేవు. కాస్త ఆలస్యమయితే గేటు వేసేస్తున్నారు. మొదట్లో రూపాయికి ఆరుశేర్లు బియ్యం అమ్మించేవాడు. ఇప్పుడది మానివేశాడు.

అంతేకాదు. యూనియన్‌లో ప్రముఖులనందరినీ పనిలోనుంచి తీసివేశాడు. ఇన్నిచేసినా కార్మికులు రెచ్చిపోవడంలేదు. ఈనా దాష్టీకరీలో దేశరక్షణ దీక్షకు — మంచి చెడ్డ లాలోచించని నిరంకుశ స్వార్థానికి పోటీ జరుగుతూంది. ఈపోటీలో మొన్న 7 వ తేదీనాటికి 96 గురు నిపుణులైన కార్మికులు ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. పరిశ్రమను కొనసాగించి ప్రజల సౌకర్యాలను, దేశరక్షణను బలపరచడం కార్మికులఆశయం.

కార్మికులమీద కసితీర్చుకోవాలనే ఉద్దేశముతో పరిశ్రమను నాశనం చేయడానికి వెంకటరెడ్డి, అతని ఇంజనీరు సంకల్పించారు. దీనివల్ల ప్రజలకు ఇంకా ఎక్కువ ఇబ్బంది- దేశరక్షణకు దెబ్బ.

ఉద్యోగాలున్నవారు, ఉద్యోగాలూడినవారు సఖ్యతగాఉండి ఐక్యతను కాపాడడం కార్మికుల వుద్దేశం. వీరిద్దరిమధ్య తగాదాలు పెంచడం ఫౌండరీయజమానుల సంకల్పం. పంచమాంగదళ పన్నాగాలను భగ్నంచేయడం కార్మికుల ఆశయం. అన్నివిధాల పంచమాంగదళానికి అనుకూల పరిస్థితులను కలిగించడం యజమానుల చర్యలఫలితం.

ఈవిధంగా వెంకటరెడ్డి ప్రజాక్షేమాన్ని ఆలోచించకుండా ప్రవర్తిస్తున్నాడు.

బెజవాడ ప్రెస్, మునిసిపల్, పి.డబ్ల్యు.డి. కార్మిక సంఘాలు, ఫ్యాక్టరీ పనివారల సంఘం, ఇతర ప్రజాసంస్థలు, కమ్యూనిస్టుపార్టీ యీ ప్రవర్తనను ఖండించాయి. కాకినాడ, రాజమండ్రి పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిళ్లు ఈయన ప్రవర్తనను తీవ్రంగాఖండిస్తూ తీర్మానాలు చేశాయి.

బెజవాడ పట్టణ ప్రజలు వెంకటరెడ్డిపై ఒత్తిడితెచ్చి, కార్మికులనందరిని తిరిగి పనిలో చేర్చుకొనేటట్లు చేయాలి. కార్మికుల ఇబ్బందులను తీర్పించాలి. ప్రభుత్వాధికారులు కూడా వెంటనే జోక్యం కలిగించుకోవాలి.

మహిళాలోకం

⁂

విశాఖపట్టణం కోట మహిళాసంఘంలో 24 గురు సభ్యులు చేరారు. "ప్రజాశక్తి"ని సమిష్టిగా చదవడం, చదువునేర్పుట, పాటలు నేర్పుట, సంఘంగదుపున జరుగుతోంది.

ఆగస్టు 1 వ తేదీన "రాయలసీమ దినం" జరిగింది. కామ్రేడ్ అన్నపూర్ణమ్మ రాయల సీమ కరువుస్థితిని గూర్చి చెప్పారు. మహిళా సంఘంవారు రు 2-4-0 కరువు నిధికి ఇచ్చారు. 2-8-43 న యాతవీధి, గొల్లవీధుల మహిళా సంఘంవారు రాయలసీమ కరువును గురించి సభ జరిపారు. కామ్రేడ్ సరోజిని కరువునుగురించి తెలియ చెప్పారు. బీదవాళ్ళయినా, బియ్యం, పప్పు, రొక్కాలు ఇచ్చారు. దానికి రు 1-2-6 వచ్చింది.

రాజమండ్రి

జులై 24 నుంచి 27 వరకు, రాజమండ్రిలో మహిళాక్యాంపు జరిగింది. కామ్రేడ్ సి. జగదాంబ ప్రిన్సిపాల్‌గాను, కామ్రేడ్ బి. నరసమ్మ కార్యదర్శిగాను పనిచేశారు. 8 మంది విద్యార్థినులు హాజరయ్యారు. మహిళాసంఘ నిర్మాణం, చరిత్ర-రాజకీయభూగోళం-వైజ్ఞానికపద్ధతులు-ఫ్రీల్లు మొదలైనవి బోధించ బడినాయి. మహిళావుద్యమంలో పనిచేయడానికి, విద్యార్థినులు ప్రతిజ్ఞతీసుకొన్నారు.

ఏలూరు

కామ్రేడ్ అహల్య 24 వ వార్డు మహిళా సంఘ ఎన్నికలను జరిపారు. యక్కల మాపుళమ్మగారు ప్రెసిడెంటుగాను, ఆంధ్ర ముత్యాలమ్మగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. సభలో, స్త్రీల హక్కులు, ఆహార సమస్య, హిందూలా సవరణచట్టం గురించి పలువురు మాట్లాడారు. సభకు 40 మంది హాజరయ్యారు.

* * *

తంగెళ్ళమూడిలో, పబ్లిక్ లెట్రిన్ కట్టించి సౌకర్యం చేయవలెనని మహిళలసంతకాలతో, కమీషనరు వద్దకు ఒకరాయబారం వెళ్ళారు. అందులో అహల్య, పాపాయమ్మగార్లున్నారు. కమీషనర్ హెల్తాఫీసరుతో చెప్పి, లెట్రిన్ కట్టించుతానని వాగ్దానంచేశాడు.

* * *

20 వ వార్డు మునిసిపల్ కార్మిక స్త్రీలు మహిళాసంఘంలో చేరారు. అలాచేరిన 40 మందిని కామ్రేడ్ రామతులశమ్మ సమావేశపరచి ఎన్నికలు జరిపారు. బంగారు గంగమ్మగా రధ్యక్షురాలుగనూ, సోమాదుల రామలక్ష్మిగారు కార్యదర్శినిగను ఎన్నుకున్నారు. కామ్రేడ్ యల్. వి. రత్నం, రామతులశమ్మగార్లు హిందూ లా సవరణచట్టం, స్త్రీసంఘాలు చేయవలసిన పని, తెల్పిన తర్వాత, ప్రభుత్వం చౌకడిపోలు పెట్టి ఆహారవస్తువులు - కిరోసిన్ - అగ్గిపెట్టెలు అమ్మించవలసిందిగా కోరుతూ తీర్మానాలు జరిగాయి.

చాటపర్రు

కామ్రేడ్సు, రామతులశమ్మ, కుమ్మర మాణిక్యమ్మగారలు, చాటపర్రులో 80 ఇండ్లు తిరిగి మహిళాసంఘ అవశ్యకతనుగూర్చి ప్రచారం చేశారు. 3 వ తేదీన జరిగిన సభలో మహిళాసంఘ అవశ్యకత, స్త్రీవిద్య, స్త్రీల హక్కులు, పిల్లల అభివృద్ధిని గురించి, కామ్రేడ్స్ యుగంధర్, తులశమ్మ మాట్లాడారు. సభకు 300 మంది హాజరయారు.

మునగాల

మునగాల పరగణా జమీన్‌రైతు మహాసభ సందర్భంలో, కామ్రేడ్ కాట్రగడ్డ హనుమాయమ్మ, మహిళాసంఘావశ్యకత, శిశుపోషణ, ఆరోగ్యం, గ్రంథాలయాలనుగూర్చి చెప్పారు. ఇంకా రావుకమిటీ బిల్లును త్వరలో శాసనం చెయ్యాలని, మరుగుదొడ్లు సౌకర్యానికై ఆందోళన చేయాలని చెప్పారు. జపాను దండయాత్రా ప్రమాద మున్నందున ఆత్మరక్షణను నేర్చుకోవలసిందని ఉద్బోధించారు.

అమృతలూరు

30-7-43 న, ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ ఆర్గనైజరు, కామ్రేడ్ మానికొండ సూర్యావతి 4 గ్రూప్ మీటింగులు, ఒక బహిరంగ సభ జరిపారు. బహిరంగసభకు 100 మంది వచ్చారు. గ్రూపు మీటింగుకు 200 మంది హాజరయారు. మహిళలలో మంచి ఉత్సాహం గలిగి సంఘంలో చేరుతున్నారు. బహిరంగ సభలో, రాయలసీమ కరువుకు తోడ్పడాలని, జిన్నాను హత్యచేసే ప్రయత్నాన్ని ఖండించుతూ, తీర్మానాలు చేయబడినాయి.

నర్సాయపాలెం

నర్సాయపాలెంలో, కొల్లావీరమ్మగారిఅధ్యక్షతను మహిళాసంఘసభ జరిగింది. 200 మంది స్త్రీలు వచ్చారు. శ్రీమతి కామేపల్లి లక్ష్మింకాయమ్మ అధ్యక్షురాలుగను, చిల్లర మాణిక్యమ్మగారు కార్యదర్శినిగను, కొల్లా వీరమ్మగారు సంయుక్త కార్యదర్శినిగను ఎన్నుకోబడ్డారు. సభలో వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిపారు.

బాలబాలికలకు

★

ఏమ రోయ్!

నన్ను నేనే పరిచయం చేసుకొంటున్నాను. నా పేరు "దొడ్డమ్మ." మీ యోగక్షేమాలు విచారించడానికి, మంచి మంచి వార్తలూ, కథలూ, విషయాలూ మీకు చెప్పడానికి నన్ను "ప్రజాశక్తి"వారు నియోగించారు. అందుకు మీరందరూ తోడ్పడాలి. మీబాలసంఘాలద్వారా చేసేపనుల నన్నిటిని ఎప్పటికప్పుడు ప్రజాశక్తికి తెలియజేస్తూ ఉండాలి. మరచిపోకండేం.

ఇదిగో—మీరెప్పుడైనా గుంటూరు పేరు విన్నారా? గుంటూరుజిల్లాలో సత్తెనపల్లి అనే తాలూకా వుంది. ఆతాలూకాలో "ఉయ్యందలాళ్ళూరు" అనే ఊరు ఉంది. మీవూళ్ళలాగానే అక్కడా బాలసంఘం ఉంది. ఆబాలసంఘం ఒక బీదకూలీకి ఎలాసహాయం చేసిందో తెలుసా?

ఆ బీదకూలీ పేరు "బొందిలి గుర్నాథసింగు." అతని భార్య నీళ్లాడి మూడునెలలయింది. పాపం! ఆమెకి సన్నిపాత జ్వరం వచ్చింది. పిల్లకి పాలు లేవు. తండ్రికి కళ్లు జబ్బుచేసినాయి. బయటికి వచ్చి ఎండ, వెలుతురు చూడలేడు. ఇంట్లో గింజలులేవు. మూడురోజులు వారలా పస్తుపడివున్నారు. ఇదివరకే గుర్నాథసింగు, ఇద్దరుపిల్లల్ని పోషించలేక, చుట్టాలింటికి పంపాడు. అచుట్టాలది బందరు. ఇక్కడ ఇలాచస్తుంటే, బందరునుండి పిల్లకు సన్నిపాతం అంటూ టెలిగ్రాం వచ్చింది. చూశారా, ఒకదానివెంట ఒకటి కష్టాలు ఎలా వచ్చాయో?

ఈసంగతి బాలసంఘానికి తెలిసింది. ఒకవైద్యుడిచేత ఊరికే మందు యిప్పించారు. ఇంటింటికీ తిరిగి రు. 3—14—0, 14 మానికల గింజలూ యిప్పించారు. ఒక బీదవండ్రంగి తనకు జాగాలేకపోయినా, బాలసంఘం చేసే పనికి సంతోషించి, 4½ మానికల ధాన్యం ఇచ్చాడు. ఆ గ్రామ బాలసంఘంలాగానే మీరూ బీదలకు సహాయంచేస్తారుగదూ.

మళ్ళా వచ్చేవారం — సెలవు!

"దొడ్డమ్మ"

బాలసంఘాలనిర్మాణం

ఉయ్యందలాళ్ళూరు:— 29-7-43 న ఉయ్యందలాళ్లూరు (గుంటూరుజిల్లా) బాలసంఘ సమావేశం జరిగింది. చింతలపల్లి వెంకటేశ్వర్లును అధ్యక్షునిగనూ, కాశీ నాగలింగావారిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

కొణిజర్ల:—నందిగామతాలూకా కొణిజర్ల బాలసంఘంవారు, బారుబాతీరి పాటలు పాడుకొంటూ, రాయల కరవుకు 8 రూపాయలు విలువగల ధాన్యమూ, మరొక రూపాయి వసూలుచేశారు.

వేంపాడు:— ఇలాగే వేంపాడు (కృష్ణా జిల్లా) బాలసంఘం రు 5-1-0 డబ్బూ, 8 కుంచాల బియ్యం, 24 గుడ్డలూ ప్రోగుచేసింది.

చినపాలపర్రు:—(కృష్ణా):- చినపాలపర్రు బాలసంఘానికి, పొట్లూరి కేశవరావు అధ్యక్షునుగను, వల్లూరుపల్లి పూర్ణచంద్రరావు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

దెందులూరు: (ప. గోదావరిజిల్లా) బాలసంఘ ఎన్నికలు జరిగాయి. 20 మంది బాలురు హాజరయ్యారు. వీరమాచనేని వెంకటరత్నం ప్రెసిడెంటుగను, మొటపర్తి మోహన్‌దాస్ కరంచంద్ గాంధి కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు. సభ్యులు ఊరేగింపు జరిపారు. కూలీపేటలో 10 మంది బాలురను సభ్యులుగా చేర్పించారు.

భీమవరం: (ప. గోదావరిజిల్లా) ఒకటవ తేదీన బాలసంఘం 20 మంది సభ్యులతో స్థాపించబడింది. కె. కృష్ణమోహన్‌ను అధ్యక్షునిగాను, జి. యస్. ప్రసాద్‌ను కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

★

పుస్తక పరిచయం

⁂

స్వేచ్ఛాప్రబోధం

రచయిత: కామ్రేడ్ పిసా లక్ష్మణరావు.
ప్రచురణ: భారత కమ్యూనిస్టుపార్టీ, బెజవాడ కమిటీ. వెల రు. 0—2—0.

కామ్రేడ్ లక్ష్మణరావు ఇటీవల, యింతకు పూర్వం రాసిన గేయాల నన్నిటిని కూర్చి ఈ సంపుటిని తయారు చేశారు. 'భారతదేశము మనదేరా! భారతవీరులం మనమేరా!' అంటూ స్వాతంత్ర్యముకై పోరాడాలనే గేయంతో ప్రారంభమయింది.

ఆతరువాత 'కూలివోడరా - లే', 'న్యాయమా', 'కాలమా', 'ఎన్నాళ్ళుగడిపేవుకూలీ', 'ఆకలి', 'మనుష్య ధర్మం'- అనే గేయాలు వర్గపోరాటానికి చెందిన ప్రాథమిక ఆందోళనాస్థాయిలోఉన్నాయి. దరిద్రజీవనాన్ని చిత్రిస్తూ నిస్పృహతో కూడుకొని ఉన్నాయి.

తరువాత 'ప్రచండ యుద్ధం', 'అంతమెప్పుడు'- అని సామ్రాజ్యవాద యుద్ధ దశకు చెందిన రెండు గీతాలు. ఇప్పటి యుద్ధదశకు ఇవి అప్రస్తుతములు.

ఆపైని 'ఎదిరించు శత్రువును', 'పదండిరా', 'కాలసర్పము', 'ఏకమౌదాం', 'రణభేరి'- అన్నీ ఫాసిస్టు వ్యతిరేకగీతాలు. వీటిలో 'రణభేరి' అన్నది ఉద్వేగంతో కూడుకొన్న పక్కీలోసాగింది. మిగతావి సులభమయినపోకడలలోనే ఉన్నా, అంత ఉద్వేగం కనబడదు.

వీటి తరువాత 'రావోయి విద్యార్థి' అని విద్యార్థులనుద్దేశించి ఒక గేయం, 'సోదరీ' అని మహిళాలోకాన్ని ఉద్దేశించిన గీతంఉన్నాయి.

'మత భేదం వద్దు' అనే తరువాతి గీతంలో రచయిత మతములపై దండెత్తాడు. 'మతాలన్నీ సోమరిపోతుల సృష్టి' అనే ధోరణిలో కలం సాగించాడు. శాస్త్రీయదృష్టి యీగీతంలో లోపిస్తూంది.

తరువాత 'యువకుడా' అనే గేయం. గేయంలోని విషయం, నడక బాగానేఉన్నాయి. చివరిగేయాలు 'మోసము' 'కరువు'. దొంగమార్కెట్టులోని దోపిడీని, కరువు బాధలను చిత్రిస్తాడు. పార్టీలో ఉండిన అతివాద జాతీయ పెడమార్గమే ఈ రెండుగేయాల్లో కూడా కనబడుతుంది.

ఒక ముఖ్యమైన విషయం - ఈ గేయసంపుటి ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితిలో ప్రబోధ సాధనంగా వెలువడింది. అలాంటప్పుడు అప్పటి పరిస్థితులకు సరిపడే పంథాలను ప్రచారం చేయడానికి అది ఉపయోగపడాలి. కాని, ఈ సంపుటిలో సామ్రాజ్యవాద యుద్ధదశకు చెందిన గేయాలు, ఫాసిస్టు వ్యతిరేక దశకు చెందినవికూడా కలసిఉండడం కలగూరగంపగా ఉంది.

ఈ గేయాలన్నీ చాల తేలికభాషలో, సులువైన నడకలలో సాగాయి. కాని, ఒక్క 'రణభేరి' లో తప్ప మిగిలినవేవీకూడా ఉత్తేజకరమైన పక్కీలో సాగలేదు. భాషకూడా తేలికగా ఉన్నప్పటికీ, పటుత్వం లేనిదిగాఉంది. ఈలోటును తీర్చుకొని, ఇంకా అభివృద్ధి చేసుకుంటే రచయిత చక్కని రచనలను అందివ్వగలడు.

★

సోవియట్ స్త్రీలు

రచన: సోవియట్‌రష్యాయొక్క సుప్రీమ్ సోవియట్‌లో (చట్టనిర్మాణ, కార్యనిర్వహణ శాఖలు కలిసిఉండే అఖిలసోవియట్‌మహాసభ) సభ్యురాలయిన పిమాగినా.

అనువాదం: వావిలాల గోపాలకృష్ణయ్య గారు.

ప్రకాశకులు: నవ్యభారతి — రేవేంద్రపాడు (దుగ్గిరాల పోస్టు) గుంటూరుజిల్లా.

(3 వ కాలంలో)

26 పేజీలుగల యీ చిన్న కరపత్రంలో రష్యన్ విప్లవం తరువాత సోవియట్‌స్త్రీ, రాజకీయ—సామాజిక జీవనంలో ఎంత ప్రధానపాత్ర ధరిస్తూందో చిత్రించబడింది. స్త్రీలు బిడ్డలను కనిపెంచడానికీ, ఇండ్లను సరిదిద్దడానికీ, మాత్రమే అర్హులని చెప్పే ఫాసిస్టు సిద్ధాంతం రష్యాలో ఎలా కూల్చివేయబడిందో యీ కరపత్రం నిరూపించింది.

తర్జుమాలో 'Domestic worker' అనే శబ్దానికి 'ఇంటిపనులు చేసేవారు' లేక Home Maids అని వ్రాయడం పొరబాటు. ఇప్పుడు కూడా రష్యాలో 100 కి ఇద్దరు యింటిపనులు చేసే 'దాసీలు' ఉన్నారను అర్థం వస్తుంది. పూర్వపు 'దాసీల'కూ, నేటి Domestic workersకూ, సహస్రాంశం భేదం ఉంది. వీరి హక్కుల్ని రక్షించడానికి సోవియట్ ప్రభుత్వం కొన్ని నిబంధనలు చేసింది. జీతం, పనిచేసే గంటలు మొదలయినవి ప్రభుత్వంచే విధించబడ్డాయి.

భాష గ్రాంధికంలో ఉన్నా సులభంగాఉంది.

యుద్ధసమీక్ష

- బదోగ్లియోప్రభుత్వం పోవాలి
- రెడ్ఆర్మీ అఖండ విజయం
- యూరప్‌ఖండంపై తక్షణం దెబ్బగొట్టాలి

సోవియట్ రంగంలో ఓరెల్, బైలో గొరాడ్‌లు – సిసిలీలో కెటానియా – దక్షిణ పసిఫిక్‌లో మూండా – మిత్రరాజ్యాల వశమయ్యాయి 'మూగ్లేనక్కపై తాటికాయ లాగ' అక్షరాజ్యాలకు దెబ్బపై దెబ్బతగిలింది.

ప్రజల ఒత్తిడి ఫలితంగా ఇటలీలో బదోగ్లియోప్రభుత్వం, ఫాసిస్టులకు కొంతవరకూ ఖేదం ఉన్నట్లుగా ప్రవర్తించింది. ఇదివరకు ఫాసిస్టులపై తీసుకొన్న చర్యలేగాక, కొత్తగా బ్యాంకులలో ఫాసిస్టుల డబ్బునుగురించి విచారణచేస్తోంది. జాతికి ద్రోహం చేసి ధనం కూడబెట్టారనే నేరంక్రింద, ఫాసిస్టు పార్టీ కార్యదర్శి స్కోర్జాను, మరికొందరిని అరెస్టు చేసి విచారణ చేస్తోంది.

కాని, ఈచర్యలు ప్రజల్ని మోసపుచ్చలేవు. ప్రజలు వాంఛించుచున్న దేమిటి: (1) మిత్రరాజ్యాలతో గౌరవప్రదమైన సంధి (2) బాధ్యులైన ఫాసిస్టు నాయకుల అరెస్టు (3) ప్రజాస్వామ్య సూత్రాలను తిరిగి నెలకొల్పడం (4) రాజకీయ ఖైదీలను విడిచిపెట్టడం. పైకోర్కెలను అన్ని ప్రజాస్వామ్య పార్టీలు కోరుతున్నాయి. ఇటీవలనే కొందరు సెనేటు సభ్యులు, బదోగ్లియోను కలసికొని, యుద్ధవిరామం కోరారు.

దీనికి బదోగ్లియో ప్రభుత్వం సమాధానమేమిటి? యుద్ధం కొనసాగుతూనే వుంటుందనటం. ఫాసిస్టు మిలీషియాను రద్దుచేసినా అణచకపోవడం. "లా రినస్కోసా" అనే కమ్యూనిస్టు పత్రికనూ, మరికొన్ని ప్రజాస్వామ్య పత్రికలనూ అణచడం. ముస్సోలినీ పతనంతో, బయటపడి ప్రవాసంనుండి నాల్గువేలమంది రాజకీయఖైదీలు తిరిగివచ్చారు. ఇలాంటివారిని, యుద్ధవిరామం కోరుతున్న వారినీ చాలమందిని అరెస్టుచేయడం. కఠినమైనమిలిటరీ ప్రభుత్వం స్థాపించడం.

ఇవన్నీ ఏమిసూచిస్తున్నాయి? బదోగ్లియో హిట్లరుతో బేరాలు ఆడుతున్నాడు. ఇటలీని తటస్థ దేశంగాచేసి, నెమ్మదిగా జర్మను సైన్యాలు పంపించేయాలని కోరుతున్నాడు. ఎందుకు? బదోగ్లియో, అతని రాజరికవాదుల ముఠా, ప్రజా తిరుగుబాటుకు భయపడుతున్నారు. ఈనాడు ఇటలీ హిట్లరు గుప్పటలో వుంది. బాల్కన్లలో ఇటలీసైన్యాలను, జర్మనీలోని ఇటలీ కార్మికులను సులభంగా తిరిగి ఇంటికిరానీయడు. నిరాయుధులచేస్తాడు. అవసరమైతే ప్రతిక్రియగా నిర్బంధించి (హోస్టేజెస్‌గా) ఉంచుతాడు. ఇట్టి పెత్తనాన్ని సడలించడానికి ఒకేమార్గంవుంది. హిట్లరుకు వ్యతిరేకంగా ఇటలీనంతా ఒకేజాతీయ సంయుక్త సంఘటనలోకి తీసుకురావడం. జర్మను సైన్యాలను బయటికినెట్టడానికి ప్రజల సహకారంతో జర్మనీపైకత్తి కట్టడం. ఇది విప్లవ పంథా. ఈ పంథాను అనుసరించడానికి బదోగ్లియో వెనుకంజ వేస్తున్నాడు. ఎందువల్ల? ఇటాలియన్ సోషలిస్టుపార్టీ సార్వజనీన సమ్మె నినాదం ఇస్తూ, ప్రకటించిన కార్యక్రమంలో, దీనికి సమాధానం లభిస్తుంది. రాజరికం నశించాలనీ తక్షణం శాంతికావాలని కోరుతూ అది, ఇలాస్పష్టపరిచింది. "ఫాసిస్టు గ్రాండ్ కౌన్సిల్‌లో అధిక సంఖ్యాకులు గాఢంగా తిన్నారు. ముస్సోలినీని బలిఇచ్చుట ద్వారాను, ఫాసిస్టు చిహ్నాలను తొలగించుట ద్వారాను, ప్రజావిప్లవం తప్పించుకోవాలని చూశారు. అందుకు మిలిటరీ వాళ్ళకు అధికారం అప్పగించారు: ఇప్పటి బదోగ్లియో ప్రభుత్వం, ముస్సోలినీ లేని ఫాసిస్టు ప్రభుత్వం. ప్రస్తుత సామాజిక పరిస్థితులను ఇలాగే వుంచాలని ఇది ప్రయత్నించుతోంది"

బదోగ్లియో ఊగిసలాటను ఆధారంగా తీసుకొని హిట్లరు నెత్తికెక్కుతున్నాడు. ఇటలీలో 18 డివిజన్ల జర్మను సైన్యాలను, కీలక ప్రదేశాలలో ఉంచాడు.

ప్రజలుమాత్రం ఇది సహించరు. అప్పుడే పారిశ్రామిక నగరాలు గల్గిన ఉత్తర ఇటలీలో సమ్మెలువ్యాపించాయి. కరపత్రాలు, రహస్య పత్రికలు విరివిగా సాగాయి. కర్ఫ్యూ ఆర్డరును సైన్యం అమలుపరచ సాహసించలేకపోతోంది. ఫాసిస్టు హంతకులనుపట్టి ప్రజలు చిత్రవధ గావించుతున్నారు. "శాంతికావాలి, బదోగ్లియో రాచరికవాదముఠా పోవాలి" అన్న నినాదంక్రింద ప్రజలైక్య మవుతున్నారు.

ఇలాంటి పరిస్థితులలో మిత్రరాజ్యాల కర్తవ్యంఏమిటి? సిసిలీలో ఇప్పుడు తీస్తున్నలాంటి దెబ్బలు, ఉత్తర ఇటలీలోని జర్మన్లపైన జర్మను పట్టణాలపైన కొట్టే దెబ్బలు, ఇటలీ ప్రజాఉద్యమానికి దోహదమిచ్చి బదోగ్లియో పతనాన్ని సులభం చేయగలవు.

కెటానియా పతనంతో సిసిలీలో ఈశాన్య భాగపు ముక్కమాత్రమే ఇక మిగిలింది. ఇక మెస్సీనా ఒక్కటే జర్మన్లకు మిగిలిన వాటిలో ముఖ్యపట్టణం.


ఇలా సిసిలీలోనేగాక, రష్యాలోగూడ పరిస్థితు లనుకూలంగా ఉన్నాయి. "డైలీ వర్కరు" చెప్పినట్లు ఇప్పటి కర్తవ్యం:

"ఇటలీని యుద్ధంనుండి ఊడబెరకాలి. తగిన స్వతంత్ర ప్రజాప్రభుత్వంనెలకొల్పాలి. ఇటలీలో పంచమాంగదళానికి తావీయరాదు.

అన్నిటికన్న ముఖ్యహంతకుడైనహిట్లరు పని పట్టాలి. అతని సైన్యాల్ని నాశనం చేయాలి. జర్మను ప్రజలు అతనిపై తిరుగబడునట్లు చేయాలి. యూరప్‌ఖండంపై పూర్తిబలంతో మిత్రరాజ్యాలు దెబ్బతీయాల్సిన సమయం ఇది."

ఈకర్తవ్యానికి, సోవియటు మంచి అదను కల్గించింది. రెడ్ఆర్మీ అఖండవిజయాలను సంపాదించింది. ఓరెల్, బైలో గొరాడ్‌లను వశంచేసికొంది. బ్రియాన్స్క్ వైపు, ఖార్కోవ్‌వైపు రెడ్ఆర్మీ పురోగమించుతోంది. ఈ మహా విజయాన్ని హర్షిస్తూ కామ్రేడ్‌స్టాలిన్ మాస్కోలో 120 ఫిరంగులకాల్పు ఆజ్ఞాపించాడు.

ఈ ఒక్క నెలలో జర్మన్లకు కల్గిన నష్టాలివి. లక్ష పంద్రెండువేలమంది చనిపోయారు. 5,605 టాంకులు నాశనమయ్యాయి. 1623 ఫిరంగులు ధ్వంసమయ్యాయి, 11 వేల లారీలు పాడయినాయి. 2492 విమానాలు నేలకూలాయి. ఇంతేగాక సోవియటు సేనలు, 521 టాంకులను, 875 ఫిరంగులను, 2521 మెషీన్‌గన్‌లను, 325 సప్లయి గిడ్డంగులను, 12418 మంది ఖైదీలను పట్టుకొంది.



ఓరెల్‌నుండి తప్పించుకొని, బ్రియాన్స్కుకు పోతున్న జర్మన్లను రెడ్ఆర్మీ ఊపిరాడనీయకుండా తరుముతోంది. ఇంతేగాక, ఖార్కోవ్ పైసాగించిన దాడి తీవ్రతకూడ మిరుమిట్లు గొల్పుతోంది. అప్పుడే ఖార్కోవ్‌కు వాయువ్యంగా 15 మైళ్ళలోకి చేరుకుంది. ఖార్కోవ్‌తో కలిసే రెండు రైలుమార్గాలకు గండికొట్టింది. వాయువ్యంనుంచి ఖార్కోవ్‌నుదాటిపోయింది. ఖార్కోవ్‌కువాయవ్యంగానేగాక, ఖార్కోవ్‌కు ఆగ్నేయంగాఉన్న ఇజ్యూం నుండికూడతగిన ఒత్తిడి వస్తోంది. ఖార్కోవ్‌ను త్వరలో జర్మన్లు ఖాళీచేయవచ్చు. జర్మన్లు పారిపోకుండా పెద్ద అడకత్తెరను సోవియటు సైన్యాలు పన్నుతున్నాయి.

ఈవిజయాలవల్ల తేలింది ఏమిటి? వేసవిలో, జర్మను దాడిని ఆపగల్గడమే గాక, ఎదురు దండయాత్రనుగూడ రెడ్ఆర్మీ చేయగలదని రుజువయింది. ఎండాకాలం జర్మనీకి, చలికాలం రష్యాకు అనుకూలం అనే పిట్టకథ ఎగిరిపోయింది.


ముస్సోలినీ పతనంతో, అక్షరాజ్యాలలో పెద్దగండి ఏర్పడింది. సోవియట్ విజయాలు దానిని మరింత విశాలంచేశాయి. ముస్సోలినీ గతే హిట్లరుకు పట్టే పరిస్థితులు జర్మనీలో ఏర్పడుతున్నాయి. ఇట్టి పరిస్థితులలో మిత్రరాజ్యాల కర్తవ్యం, యూరప్‌పై దండయాత్ర సాగించడమే. ఇదే మాస్కో కోరుతున్నది. గతనెల యుద్ధాన్ని సమీక్షచేస్తూ, మాస్కో, మిత్రరాజ్యాల కర్తవ్యాన్ని ఇలా హెచ్చరించింది. "సోవియట్ విజయచర్యల ఫలితంగా, హిట్లరు ముఖ్యమైన సైన్యాలన్నీ సోవియట్ జర్మన్ యుద్ధరంగంలోనే అంటిపెట్టుకొని ఉండిపోయాయి. జర్మనీ తన సైన్యాలను ఇష్టంవచ్చినచోటికి పంపడానికి వీలులేకుండా రెడ్ఆర్మీ చేసింది.

మిత్రరాజ్యాలు యూరప్ ఖండంపై దాడిసల్పడానికి పరిస్థితులను కల్పించింది."

కాబట్టి తక్షణం, ఊగిసలాట లేకుండా, మిత్రరాజ్యాలు యూరప్‌ఖండంపై దండయాత్ర సాగించాలి.

ఇటలీ, జర్మనీ తినే దెబ్బలు జపానుకు కలవరపాటు గల్గిస్తున్నాయి. ఏమీ తోచక తెగించి భారతదేశంపై దెబ్బ గొట్టాలని చూస్తోంది. మూండా మిత్రరాజ్యాల వశమయింది. ఇలాంటి అపజయాలు ఇంకా ఎక్కువగా జపానుకు కల్గించాలంటే, చైనా కోరుతున్నట్లు మిత్రరాజ్యాలు బర్మాపై దాడి సాగించి చైనాకు సహాయంచేయాలి. వర్షాకాలం తర్వాత మిత్రరాజ్యాలు బర్మాపైదాడి గావించుతారనే భయంతో, జపాను బర్మాలో సైన్యాలను కేంద్రీకరించినట్లు ఒక చైనా ప్రముఖుడు చెప్పాడు. బహుశా ఇది, మిత్రరాజ్యాలను ఎదుర్కోడానికే గాక, తానే ముందుగా దూకడానికికూడా కావచ్చు. కాబట్టి ఇట్టి ప్రమాద సమయంలో, పంచమాంగదళాన్ని నాశనంచేసి, దేశంలో క్లిష్ట పరిస్థితులు కల్గకుండా జాతీయైక్యతకై పాటుబడాలి. 9-8-43

—కామ్రేడ్ తుమ్మల వెంకటరామయ్య.



"జర్మనీ అపజయాన్నే మేము కోరుతున్నాం"

ఇటాలియన్ సైనికుల వివరణ

ఫాసిజాన్ని మొదట ప్రవేశపెట్టింది ముసోలినీ. ఫాసిస్టు మతాలో మొదటవతనను యిచ్చిందీ అతనే. మధ్యయూరపులో, ఆస్ట్రియా, హంగేరీలను ఆక్రమించి ఇటలీ పలుకుబడి హెచ్చించాలనుకొన్నాడు. మధ్యధరాసముద్రాన్ని, దాని తీరాన వున్న యూరోపియన్ - ఆఫ్రికా - ఆసియాతీరాలను కాజేయాలనుకొన్నాడు. ఆఫ్రికాలో వలస సామ్రాజ్యం ఏలాలనుకొన్నాడు. 1922 లో అధికారానికి వచ్చినా మొదట 14 ఏండ్లు అతని ఆటలు సాగలేదు. హిట్లరుతో చేతులు కలిపాడు. ఆనాటినుండి ఇటలీ క్రమక్రమంగా జర్మనీకి తొత్తుదేశంగా మారింది. ఆస్ట్రియాను హిట్లరే లాక్కున్నాడు. హంగేరీలో ముసోలినీ పెత్తనం తప్పించి తన చేతిలోనే పెట్టుకొన్నాడు. తర్వాత యుగోస్లేవియా, బల్గేరియా, గ్రీసు, రుమేనియాలుకూడ హిట్లరే ఆక్రమించాడు. గ్రీసును ఆక్రమించుకోవాలన్న ముసోలినీ ప్రయత్నం వృధా అయింది. బాల్కనుదేశాలన్నీ హిట్లర్ చేతిలోనే వుండిపోయాయి.

1936 లో అ బి సీ ని యా ను జయించి, "సామ్రాజ్య సంస్థాపకుడ"నే బిరుదు పెట్టుకొన్నాడు ముసోలినీ. కాని 43 లో ఆసామ్రాజ్యం కూలిపోయింది. ఆతర్వాత ఆఫ్రికాలో వరుసగా ఇటలీ సేనలు ఓడిపోయాయి.

హిట్లరు సాయంతో స్పైన్‌ను జయించినా, ఫ్రాంకో జర్మనీ చెప్పుచేతల్లోనే వుండిపోయాడు. ఫ్రాన్సును వెన్నెముకలో పొడిచాడు. కార్సికా - నీస్ -సావాయ్ - ట్యునీషియాలను కాజేద్దామనుకొన్నాడు. కాని హిట్లర్ పుర్ర చెయ్యిచూపెట్టాడు.

సోవియట్‌కు పంపిన ఇటాలియన్ సైన్యం సైన్యమంతా నాశనమయింది. అక్షరాజ్యాలు దెబ్బలు తినడం ఎక్కువయినకొలదీ, జర్మనీ పెత్తనం ఇటలీపై మరింత హెచ్చసాగింది. రాజకీయ, ఆర్థిక, మిలిటరీవిషయా లన్నిటిలోనూ, ఇటలీ హిట్లరు కనుసన్నలలో మెలగవలసి వచ్చింది. ఇటలీ అంతరంగిక పరిస్థితులలో గూడ, జర్మనీ పెత్తనం హెచ్చింది. జర్మనుగూఢచారులు ఇటలీనిండా వ్యాపించారు. ఇటాలియను సైనికులను అనేక యుద్ధరంగాలలో జర్మనీ బలి యిచ్చింది. ఇటాలియన్ కార్మికులు జర్మనీలో బానిసలుగా పనిచేయవలసి వచ్చింది.

ఈ పరిస్థితుల ఫలితంగా జర్మనీపైనా, ఇటలీలో దౌర్జన్య రాజ్యం సాగించిన ముసోలినీ ఫాసిస్టు మిలీషియా - బ్లాకుషర్టు (నల్ల చొక్కా) సైనికులపైన, సాధారణ సైనికులలో తీవ్రఅసంతృప్తి హెచ్చింది. ఇందుకు నిదర్శనం ఈ క్రింద ఇటలీ సైనికుల ప్రసంగాలే. వీరు గత చలికాలంలో సోవియట్ యుద్ధరంగంలో పట్టుబడిన ఇటాలియన్లు. వారు చెప్పిన విషయాలు చూద్దాం.

* * *

బ్లాకుషర్టులను (ముసోలినీ ప్రత్యేక ఫాసిస్టు సైన్యాలు) గురించి ఇటాలియన్లు ఇలా నిందించారు. "శాంతికాలంలో సౌకర్యాల కన్నా, యుద్ధరంగంలోని కష్టాలనే కోరుతాం" అంటూ దొంగమాటలు చెప్పేవారు. 'ఇప్పుడు యుద్ధంలోగాక ఇంటివద్దనే కొందరు హాయిగా కూర్చోడం దేనికి?' అని ప్రజలడుగుతున్నారు." ఆరవ అల్పైన్ రెజిమెంటుకు చెందిన సైనికుడన్న మాటలివి. అతడే ఇంకా ఇలా చెప్పాడు. "మాతోపాటు ఆల్బేనియాలో కొంతమంది బ్లాక్‌షర్టులు ఉండేవారు. మమ్మల్నివదలి వారు పారిపొయ్యారు. వాళ్ళని, మమ్మల్ని ఒకేచోట ప్రభుత్వం ఉంచదు. ఉంచితే మాకూ, వాళ్ళకీ లడాయి తప్పదని దానికి తెలుసు." ఆంటోనియో ఆస్టిగ్లియానో అను నతడు చెప్పిన వృత్తాంతంఇది. "యుద్ధరంగానికి మా బెటాలియను వెళ్ళుతుంది. త్రోవలో ఒక ఫాసిస్టుక్యాంపు ప్రక్కగా వెళ్ళవలసి వచ్చింది. 20 మంది ఫాసిస్టులు మాకు అభివందనాలు చెప్పబోయారు. కాని వాళ్ళని తిట్టడ, వెక్కిరించడం జరిగింది. చేతులు చేతులు కలిశాయి. ఆఫీసర్లు జోక్యం కలిగించుకొని, ఫాసిస్టులను క్యాంపులలోకి పంపారు. మమ్మల్ని త్వరపెట్టి ముందుకు నడిపించారు." 79 వ ఇన్‌ఫెంటరీ రెజిమెంటుకు సంబంధించిన జోస్లిబోకోవెల్లీ ఇలా అన్నాడు. "కొందరు బ్లాకుషర్టుల్ని ఇంటివద్ద వుంచడం సైనికులను ఆగ్రహ పరవశులను చేసింది. యుద్ధానంతరం వచ్చే ప్రజాఅశాంతిని అణచడానికి బహుశా, వాళ్ళని అక్కడ వుంచి యుండవచ్చు."

ఇక జర్మన్లంటే గల ద్వేషాన్ని చూద్దాం. ఆస్టెగియానో ఇలా చెప్పాడు. "యుద్ధానికి కారకులు జర్మన్లే. అందుకు వారే తగిన శిక్ష పొందాలి." కేసెల్లీ అనునతడు ఇలాఅన్నాడు. "జర్మనీతో కలియకముందు జీవితం తేలికగా వుంది. యుద్ధం అంటే ప్రతివాడికీ విసుగుపుడుతోంది. జీవితం కష్టమయిపోయింది. ఆహారం దొరకడం కష్టంగా వుంది."

జర్మనీలో పనిచేయడంవల్ల, ఇటలీలో మనుష్యులసంఖ్య తక్కువై వ్యవసాయం పాడవుతోంది. జర్మన్లు నివసించుతున్న మూలంగా ఇటలీలో తమ కుటుంబాలు పస్తుంటున్నాయి. ఇంకా తమను నీచంగా చూస్తున్నారు. ఇదంతా ఇటాలియన్లు జర్మన్లంటే మంటపుట్టించుతోంది. డెల్లాబోరే, ఇలా అన్నాడు. "మేంఇంటికివెళ్ళినప్పుడు జర్మన్లతో పోరాడవలసి వుంటుంది." విస్కార్డోడవోలీ ఇలా అన్నాడు. "మాకు సంబంధించినంత వరకు, రష్యాయుద్ధం, అంతులేని అఘాతం." లెఫ్టినెంట్ ఆగొస్టినీకారియో క్రోధంతో ఇలా అన్నాడు. "మేం జర్మనీకోసం పోరాడటంలో ఉపయోగించుకోబడుతున్నాం. ఇటలీ సమస్యాపరిష్కారం, జర్మనీ అపజయంలోనే వుందని, రోజారోజూ ప్రజలు గ్రహించు తున్నారు."

మాతృదేశంకోసం

హోడ్షిగారి చైనా కథ

యుకాన్ కొండలకోసం తీవ్రయుద్ధాలు జరిగాయి. చైనా సేనలు వెనక్కి తగ్గాయి. ఆరాత్రి హాయిగా ఉండవచ్చుననుకొని ఆశించింది జపాను సేన. సైనికులు, అధికారులు ఊళ్ళోని ఇళ్ళన్నీ పంచేసుకున్నారు విడుదుల కింద. అన్నిటికన్నా మంచి ఇంటిలో సేనాధిపతి జనరల్ ఉగోసుకి, అతని ఉద్యోగులు తిష్టవేశారు.

ఉదయం పదయింది. వేగుల దళాధిపతి మేజర్ ఓసుమా ఆదావిడిగా వచ్చాడు.

"ఏంవిటి విశేషాలు, మేజర్ ?" అని జనరల్ అడిగాడు.

"శత్రువులు పోషాన్‌కి పారిపోయారు. ఆ విషయం తరవాత మాట్లాడుకోవచ్చు. ఇప్పుడు చాల ముఖ్యమైన విషయం ఒకటిమాట్లాడాలి."

"ఏంవిటది ?"

"చైనా సైనికులు వెళ్ళిపోతూ ఈఇంటిలో ఒక బాంబు పెట్టి పోయారని నాకు తెలిసింది. వెంటనే ఈ ఇల్లు వదలిపోవాలి ; ఆ బాంబును వెదికి, ప్రేలగొట్టేయాలి ;"

"ఆఁ - అది వట్టి గాలికబురు కావచ్చు-" అని తుడిచివేయబోయాడు జనరల్ ముఖం వెలవెలబోతున్నప్పటికీ.

"అలాఅనడానికి వీల్లేదు. ఈకబురుచెప్పిన చైనావాడే యిదివరకు చైనాసేనలను గురించి కొన్ని విషయాలు చెప్పాడు. అవన్నీ నిజమయాయి."

అయితే ఆచైనావాడిని తనదగ్గరకు తెమ్మని జనరల్ ఉత్తరువిచ్చాడు.

చైనావాడు వచ్చాడు. అతను "టాన్‌చి"అనే ఒక రైతు యువకుడు. ఆ ఇంటిలో బాంబు సరిగా ఎక్కడుందో తనకు తెలియదన్నాడు. అంతేకాదు - చైనా సైనికులు యింకా ఎన్నో ఇళ్ళల్లో బాంబులు పెట్టి పోయారన్నాడు.

"ఎందుకు మాతో ఇదంతా చెబుతున్నావ్ ? మీవాళ్ళు గెలవడం నీకిష్టం లేదా ?-" అని జనరల్ అడిగాడు.

"మా రైతులకు ఎవరు గెలిచినా ఒకటే. మా భూస్వాములకింద కూడా మేం పస్తులు పడుండేవాళ్ళం. పైగా, ఈ ఇల్లు పేలిపోతే మీరు మా మీదేగా కసితీర్చుకునేది ; నాకు చనిపోవాలని లేదు - మొన్ననే పెళ్ళయింది-" అని 'టాన్‌చి' ఎంతో వినయంగా చెప్పాడు.

"ఈపశువులకి దేశం, దేశభక్తి, ఆత్మగౌరవం - ఇవేవీ అక్కర్లేదు. పైగా జపాను చలవవల్ల కలిగే విజ్ఞానం, అభివృద్ధి ఏమీ అక్కర్లేదట - మనతో యుద్ధంచేస్తారట." అన్నాడు ఒక జపానుఉద్యోగి.

"అడవిమనుషులు !" అన్నాడు జనరల్. ఈలోగా ఇల్లంతా వెతకడం జరిగింది. మేజర్ ఓసుమా నవ్వుకుంటూ జనరల్ దగ్గరకు వచ్చాడు.

"నేచెప్పినట్లే జరిగింది. మీమంచం పక్కనున్న గోడలో ఒక పెద్ద బాంబు దొరికింది. దానివత్తి పెరట్లోకిఉంది" అని చెప్పాడు. జనరల్ నిలువునా చెమట్లు కారిపోయాడు - కళ్ళు తేలిపోయేటంత పనయింది. తక్కిన వారందరికీ గొంతులార్పుకుపోయాయి.

వెంటనే ఇల్లు ఖాళీచేసేయాలని జనరల్ మొరిగాడు. వెళ్ళి ఇంకెక్కడయినా విడిది చూడమన్నాడు ఆఇల్లు విడచి బయటికినడుస్తూ.

ఆమాటలు విన్నాడు టాన్‌చి.

"తమరు చిత్తగిస్తే మీరు, ఈ ఉద్యోగులందరూ నా యింటిలో బసచెయ్యవచ్చు" అని విధేయతతో అన్నాడు.

"మంచిది. కాని ముందుగావెళ్ళి అక్కడ కూడా బాంబులున్నాయేమో చూడండ"న్నాడు జనరల్.

సాయంత్రం - నీడలు ఊరంతా వ్యాపిస్తున్నాయి. జపాను సైతానులు టాన్‌చి ఇంటిలో ప్రవేశించారు. టాన్‌చి ఎంతో ఆదరం చూపుతూ వారికి స్వాగతం ఇచ్చాడు. అతని భార్య తొందర తొందరగా భోజనం తయారు చేస్తూంది. కొద్దిలో చావుతప్పినందుకు సంతోషిస్తూ జపాన్‌ఉద్యోగులు భోజనానికి తయారవుతున్నారు.

ముఖ్యమైన ఉద్యోగులందరూ టాన్‌చి ఇంటిలో బసచేశారు. కాని, జపాను సైనికులకుమాత్రంఏయింటిలో ఉండడానికిగుండెలు చాలలేదు. అందుచేత అందరూ వీధిలోనే మకాం వేశారు.

రాత్రయింది. ఇంకా భోజనం తయారుకాలేదు. జపాను ఉద్యోగులకు ఆకలి మండిపోతూంది. ఒక మేజరు ఆగలేక పోయాడు. వంటఇంటిలోకి వెళ్ళి "ఏ- పందీ- తొందరగా కానీ" అని టాన్‌చి పడుచుపెళ్ళాన్ని కసిరాడు.

ఆమె, వంగి నమస్కారంచేసూ "చిత్తం" అంది. వణుకుతున్న సర్వంతో-

"ఆ పెద్ద భోజన పాత్రను తీసుకురండీ." అని భర్తను పిలిచింది.

టాన్‌చి పాత్రతో వచ్చాడు. అది మూసి ఉంది. భార్య అదొకలా నడుస్తూ అతనిదగ్గరకు వెళ్ళింది. వడవడ వణికిపోతున్న చేతిని అతని చేతిమీద వేసింది. అతని ఆకారాన్నంతటినీ కరిగించి తాగేస్తున్నట్లు లోతులెరుగని చూపులను భర్తమీద నిలిపింది. కాయకష్టంతో ముడుతలు దేరిన అతని ముఖాన్ని ముద్దుగా ఒక్కక్షణం నిమిరింది. అంతే. వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

టాన్‌చి ముఖంలో ఒక కొత్త జ్యోతి వెలుగుతూంది. ఆ పాత్రను పట్టుకొని జపాన్ వాళ్ళున్న గది ద్వారం దగ్గరకు వచ్చాడు.

"ఆఁ వచ్చా ;- రా, వేగంరా," అని లోపలున్న జపాన్ కుక్కలు మొరిగాయి. కాని టాన్‌చి ముందుకడుగు పెట్టలేదు. ఏమిటిదని అంతా వింతగా అతని వైపు చూచారు. ఒక్కక్షణం నిశ్శబ్దం. ఆనిశ్శబ్దంలో ఏదో-టిక్ టిక్ మని శబ్దం.

జపాన్ ఉద్యోగుల గుండెల్లో మెరుపులాగ దూసుకుపోయింది-

"అమ్మ బాబో టైంబాంబు" అన్న భావం.

ఆ భావం తట్టిందో లేదో - మరుక్షణంలో టాన్‌చి చేతిలోని పాత్ర ఎగిరివచ్చి వాళ్ళమధ్య పడింది. అందులోని టైం బాంబు పేలింది. ఆకుక్కలతోపాటు, ఆ ఇల్లు, ఇంట్లో వున్న టాన్‌చివీరుడు, అతని వీరపత్ని పేలిపోయారు.

ఇది చూచి జపాన్ సైనికులు బెంబేరెత్తిపోయి పారిపోవడం ప్రారంభించారు. కాని, ఎక్కడికి పోతారు ? ఈసమయంకోసం కనిపెట్టి ప్రక్కనున్న అడవుల్లో కాచుకొని వున్న ఆ గ్రామస్థు లందరూ చుట్టూ మూగి ఒక్క జపాను ప్రాణిని కూడా మిగల్చకుండా హతమార్చారు. మాతృదేశ సేవకోసం ప్రాణాలను బలియిచ్చిన వీర టాన్‌చి దంపతులకు జోహారు లర్పించారు.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE